بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3

సంచిక 21

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

24 మే 2018, 08 రమజాన్ 1439 హి.ఖ, 24 హిజ్రత్ 1397, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

شَهْرُ رَمَضَانَ الَّذِیْٓ اُنْزِلَ فِیْهِ الْقُرْاٰنُ هُدًى لِّلنَّاسِ وَبَیِّنٰتٍ مِّنَ الْهُدٰى وَالْفُرْقَانِ ۚ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ فَلْیَصُمْهُ ط (سورۃ البقرہ:186)

" మానవులకు హితోపదేశముగా స్పష్టమైన నిరూపణలతో, సత్యాసత్యముల తారతమ్యమును వివరించు అంశాలతో ఖుర్ఆన్ రమజాన్ మాసములో అవతరించబడెను. కనుక మీలో ఎవరైన ఈ మాసమును పొందినచో ఉపవాస నియమమును పాటించవలెయును. "

**(బఖ్రహ్ :186)**

**మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమయంలో కాకుండా మరే ప్రవక్త సమయములోనైన ఇలా కొన్ని వేల భవిష్యవాణులను ప్రకటించినను అవి ప్రకాశించు సూర్యుని వలే పూర్తి అయినట్లుగా, అందుకు కొన్ని వేల మంది సాక్షులుగా ఉన్నట్లుగా ఎవరైనా, ఎక్కడైనా చూపగలరా?.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

నేను చేసిన భవిష్యవాణి పూర్తిగానిది గాని లేదా రెండు భాగాలలో ఏదేని ఒక భాగం పూర్తిగానిది గాని లేదు. ఒకవేళ ఎవరైన అలాంటి భవిష్యవాణి కోసం అన్వేషిస్తూ, అన్వేషిస్తూ మరణించినను నా నోటి నుండి వెలువడిన ఫలాన భవిష్యవాణి పూర్తి గాకుండానే మిగిలిపోయినది అని ఎక్కడ చూపలేరు. అంతేగాని నిసిగ్గుగా, నిరాధారముతో ఏమైన ప్రచారం చేసుకొవచ్చు. నేను ఎంతో స్పష్టముగా వాగ్దానము చేయుచు తెల్పునదేమనగా, కొన్ని వేల భవిష్యవాణులు ఎంతో స్పష్టముగా బాహ్యాముగానే పూర్తి గావించబడినవి. వాటికి కొన్ని లక్షల మంది సాక్షులు గలరు. వాటికి ఉదాహారణలను గత ప్రవక్తలలో ఒకవేళ చూసినచో కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండ మరే ప్రవక్త కాలంలో ఇందుకు ఉదాహరణ లభించదు. ఒకవేళ నా వ్యతిరేకులు ఈ విషయం ప్రకారంగా తిర్మాణించినను వారికి ఎప్పుడో కనువిప్పు కలిగేది. ఒకవేళ ఈ ప్రపంచములో ఈ భవిష్యవాణులను ఉదాహరణలను ప్రవేశపెట్టినచో వారికి నేను చాలా పెద్ద బహుమానంను బహుకరించే వాడిని. కేవలం ఈర్ష్యతో , అవివేకంతో ఫలాన భవిష్యవాణి పూర్తి కాలేదని ప్రచారం చేయడంను కేవలం దుష్టత్వము, దురభిప్రాయమని కాకుండా మేము ఏమనగలము. ఒకవేళ ఏదేని సమావేశంలో ఈ విసయంపై వారు సంభాషించినచో వారు వెంటనే తమ వాఖ్యలను తిరిగి తీసుకోవలసి వచ్చేది. లేనిచో నిసిగ్గుడని పిలుపించు కునేవారు. కొన్ని వేల భవిష్యవాణిలు ఉన్నవి ఉన్నట్లుగా పూర్తిగావడం, అవి పూర్తి అయినట్లు కొన్ని వేల మంది సాక్షులుగా ఉంటూ నేటికి జీవించి ఉండడం ఇది చిన్న విషయం అనబడదు. ఒకరకముగా సర్వశక్తివంతుడైన అల్లాహ్‌ను దర్శింపజేయనట్లగును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమయంలో కాకుండా మరే ప్రవక్త సమయములోనైన ఇలా కొన్ని వేల భవిష్యవాణులను ప్రకటించినను అవి ప్రకాశించు సూర్యుని వలే పూర్తి అయినట్లుగా, అందుకు కొన్ని వేల మంది సాక్షులుగా ఉన్నట్లుగా ఎవరైనా, ఎక్కడైనా చూపగలరా?. నేను నిశ్చయముగా తెల్పునదేమనగా, నేటి కాలములో అల్లాహ్ తాలా ఎంత సమీపంగా చేరుకుంటున్నాడో, కొన్ని వేల రహాస్యములను అతడు తన భక్తునిపై బహిర్గత పర్చుచున్నాడు. ఇలాంటి కాలము గతంలో ఎక్కడ మనకు కనిపించదు. ఈ కాలములో దేవుడు తన రూపమును బహిర్గతము చేయుటను ప్రజలు వీక్షించెదరు. అతడు ఆకాశము నుండి దిగి వచ్చును. అతడు చాలా కాలము వరకు తనను తాను దాచుకొనెను. అతనిని తిరస్కరించినను అతడు మౌనంను వహించెను. కాని ఇకపై అతడు తేరచాటున ఉండాలనుకోవడం లేదు. ప్రపంచీకులు గతంలో తన తాతముత్తాలు చూడని ఒక వినాశనంను చూసెదరు. ఇలా ఎందుకు జరుగుననగా భూమండలం వికటించింది. భూమ్యాకాశములను సృష్టించిన వానిపై ప్రజల విశ్వాసం కనుమరుగై పోయింది. పెదాలు అతనిని స్మరించుచున్నను హృదయాలు మాత్రం ఖాళిగా ఉన్నవి. అందుకే అల్లాహ్ తాలా ఒక నూతన భూమ్యాకాశములను సృష్టించాలని తలిచెను. అనగా వికటించిన భూమండలమును అనగా కఠినమైన ప్రజల హృదయాలు మరణించిన వాటితో సమానం. ఎందుకనగా దేవుని రూపం వాటి ద్వారా బహిర్గతము కాజాలదు. గత దైవ గ్రంథములన్నియు కేవలం గాథలుగా మారిపోయినవి. అందుకే అల్లాహ్ తాలా ఒక నూతన భూమ్యాకాశములను సృష్టించాలని నిర్ణయించుకున్నాడు. ఒక క్రొత్త ఆకాశమనగా ఏమిటి?. ఒక క్రొత్త నేల అనగా ఏమిటి?. ఒక క్రొత్త నేల అనగా అల్లాహ్ తాలా తన స్వహస్తాలతో సిద్ధముచేసిన పవిత్ర హృదయాలు. అవి దేవుని ద్వారా బహిర్గతమైనాయి. దేవుడు కూడ వాటి ద్వార బహిర్గతమగును. అదే విధముగా నూతన ఆకాశమనగా, అతని దాసుని హస్తాల మీదుగా అతని ఆదేశానుసారము సంకేతములు బహిర్గతము కావడం. కాని విచారకరమైన విషయమేమనగా, ప్రపంచీకులు దేవుని ఆ నూతనత్వంను ద్వేషించసాగిరి. వారి చేతులలో కేవలం కేవలం గాథలు గాకుండా మరేమియును లేదు. వవారి ఊహాగానాలే వారి దైవంగా మలుచుకున్నాయి. వారి హృదయాలు దారి తప్పినవి. వారి ధైర్యములు అలసిపోయినవి. వారి కన్నులపై పూతలు వచ్చినవి. ఇతర జాతుల వారు స్వచ్ఛమైన దైవాన్ని కోల్పోయినారు. వారిని గూర్చి ఏ విషయంలో చర్చించుకోగలము. వారు మానవుని కుమారులను దేవునిగా మలుచుకున్నారు. ముసల్మానుల పరిస్థితిని చూడుము. వారు ఏ విధముగా ఈ స్థితి నుండి దూరముగా ఉన్నారు. సత్యానికి పూర్తి శత్రువులుగా మారిపోయారు. సన్మార్గమును అవలంభించు వారి ప్రాణ శత్రువులుగా మారిపోయారు. ఉదాహరణకు నద్వతుల్ ఉలమ ఇస్లాం కోసం చేసిన వాగ్దానాలు లేదా అంజుమన్ హిమాయతుల్ ఇస్లాం లాహోర్ సంస్థ ఇస్లాం నామముపై ప్రజల ధనమును ప్రోగు చేసుకుంటుంది. వీరందరు ఇస్లాం శ్రేయోభిలాషులా?. వీరందరు సన్మార్గమునకు ప్రాతినిథ్యం వహిస్తున్నారా?. ఇస్లాం ఎన్ని రకాలుగా అణిచి వేయబడినదో వారికి గుర్తుందా?. మరల సజీవ పర్చుటకు దేవుని సాంప్రదాయము ఏమిటని వారికి తెలియునా?. నేను సత్యమును తెల్పుచున్నాను. ఒకవేళ నేను అవతరించనిచో వారు ఇస్లాం శ్రేయస్సు కోసం చేసిన వాగ్దానములన్నియు అంగీకరించబడేవి. కాని ఒకవైపు ఇస్లాం శ్రేయస్సు కొరకు పాటుపడుదుమని వాగ్దానములు చేసి ఆ తరువాత ఆకాశం నుండి ఒక నక్షత్రం అవతరించగా అందరి కన్న ముందు వారిని తిరస్కరించుటలో వీరే ముందడగు వేసి నేడు వీరందరు దేవుని పట్టులోకి వచ్చారు.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 3).**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

**ఉపవాస వ్రతం:-**

అరబీ భాషలో ఉపవాసమును లేదా రోజాను "సౌమ్" అని అంటారు. సౌమ్ అనగా అనవసరపు విషయాలను మాట్లాడకుండా, అన్నపానియాలు సేవించకుండా ఉండటం అని అర్థం. ధర్మ శాస్త్రము ప్రకారము. ఉషోదయం నుండి సూర్యాస్తమయం వరకు అన్నపానియాలను, దురలవాట్లను, చెడు సహవాసాలను వదిలివేయడం అని భావం.

ఉపవాసము ఒక నియమబద్ధమైనదై పవిత్రతను వృద్ధి పర్చును. ఆత్మియాభివృద్ది కోరువారికి ఇది సులభసాధనము. ఉపవాసము ఉన్న వ్యక్తి దేవుని సర్వ కృపావరముల విషయమై తెలసినవాడు కాగలడు. అట్టి కృపావరములను లాభదాయకమైన రీతిని ఉపయోగించుకొనుటకు ఈ ఉపవాసము ఎంతో ఉపకరించును.

**ఉపవాస ఆదేశం:-**

హిజ్రి శకం ప్రారంభమైన 18 నెలలకు మదీనాలో ముస్లింలు రమజాన్ మాసము నందు ఉపవాసాలను విధిగా (పర్జ్‌గా) పాటించాలని ఆదేశం వచ్చింది. " **యా అయ్యు హల్లజీన ఆమనూ కుతిబ అలైకుముస్సియామ్** " ( బఖ్రాహ్: 183)

అనువాదం: ఓ విశ్వాసులారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది.

రమజాన్ మాసంలో ఉపవాసములను పాటించడం తప్పనిసరి. ఈ విషయమును పవిత్ర ఖుర్ఆన్ మరియు హదీసులలో స్పష్టముగా పేర్కొనబడింది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం షాబాన్ మాసపు చివరిలో రమజాన్ ప్రాముఖ్యతను తెల్పుచూ ఒకసారి ఇలా ప్రసంగించిరి:

" ప్రజలారా! మీ కోసం ఎంతో శుభప్రదమైన , ఉన్నతమైన ఒక మాసము వస్తుంది. ఆ మాసములో వేయి నలల కన్న ఉత్తమమైన ఒక రేయి గలదు. దేవుడు ఆ మాసములో మీకు ఉపవాసములను పాటించుటను విధిగావించెను"

(బైహఖీ)

**ఉపవాస ప్రాముఖ్యత:-**

పవిత్ర ఖుర్ఆన్ ప్రకారం ఉపవాస వ్రతం దైవ గ్రంథాలన్నింటిలోను విధిగా నిర్ణయించ బడింది. మానవుని మానసికి, ఆధ్యాత్మిక శిక్షణలకు, ఉపవాస వ్రతానికి ఒక ప్రత్యేక అనుబంధము గలదు. అందుకే అల్లాహ్ తాలా ప్రతి యుగంలో తన దాసుల శిక్షణ కోసం ఉపవాసమును పాటించుటను విధిగా నిర్ణయించాడు దీనికి మరేలాంటి ఆరాధన కూడ ప్రత్యామ్నాయ ఆరాధన కాజాలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపవాస వ్రత ప్రాముఖ్యతను తెల్పుచూ ఇలా బోధించిరి.

" ఏ వ్యక్తి అయినా ధర్మశాస్త్ర పరమైన కారణం లేకుండా రమజాన్ మాసములోని ఒక్క ఉపవాసమునైన వదిలి వేసినచో అతను ఆ తరువాత జీవితాంతము ఉపవాసములు పాటించినను అవి వదిలి వాటికి సమానం కాజలవు. "

(తిర్మిజి, అబూదావూద్)

نحمدہ ونصلی علی رسولہ الکریم بسم اللہ الرحمن الرحیم وعلی عبدہ المسیح الموعود

لَآ اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

**Wakalat-e-Mal** وکالت مال

Tahrik-e-jadid Anjuman Ahmadiyya تحریک جدید انجمن احمدیہ

(Ahmadiyya Muslim Jama'at India)

Qadian-143516, Distt: Gurdaspur, Punjab

(A Registered Religious and Charitable Society under Societies Registration Act. XXI, 1860)

Ph & Fax: 01872-224248 / Mob: 9417485742, 9988855477 / email ID: vmtjindia@gmail.com

زیر حوالہ/Ref ------------------ ------------------ تاریخ/Date

## శుభప్రదమైన రమజాన్‌తో తహ్‌రీకె జదీద్‌నకు గల లోతైన అనుబంధము

తహ్‌రీకె జదీద్ స్థాపకులు హజ్రత్ మసీహ్ ద్వితీయ ఖలీఫా (రజి), శుభప్రదమైన రమజాన్ మాసముతో తహ్‌రీకె జదీద్‌నకు గల లోతైన అనుబంధమును వివరించుచూ ఇట్లు ప్రస్తావించిరి

"మీరు రమజాన్ ద్వారా ప్రయోజనము కోరుచున్నచో తహ్‌రీకె జదీద్‌ను అనుసరించుము. **సాధారణ జీవితము గడుపుట, శ్రమించుట, త్యాగమును అలవర్చుకొనుటయే తహ్‌రీకె జదీద్.** మీకు ఈ పాఠము నేర్పుటకే రమజాన్ వస్తూ వుంటుంది. కనుక ఏ ఉద్దేశముకై రమజాన్ వచ్చినదో ఆ ఉద్దేశమును పొందుటకు కృషి చేయుము. తన రమజాన్ తహ్‌రీకె జదీద్‌ను తలపించే విధముగా, తన తహ్‌రీకె జదీద్ రమజాన్‌ను తలపించే విధముగా ప్రతి ఒక్కరు ప్రయత్నించవలెను. రమజాన్ మన అహంను చంపవలెను. తహ్‌రీకె జదీద్ మన ఆత్మకు నూతనోత్తేజాన్ని కలిగించవలెను. రమజాన్‌తో లబ్దిపొందమని మీతో నేను అను ఉద్దేశమేమనగా మీరు తహ్‌రీకె జదీద్ ఉద్దేశాలను, లక్ష్యాలను రమజాన్ కోణంలో అర్థం చేసుకొనుము. తహ్‌రీకె జదీద్ వైపు దృష్టి మళ్ళించమని నేను మీకు చెప్పడమనగా రమజాన్ స్థితిగతులను తమలో అలవర్చుకొనుమని అర్థము. నిజమైన, వరుస త్యాగమును అలవర్చుకొనుము. **స్వచ్ఛమైన త్యాగము చేయనిదే గడిచిన రమజాన్ వాస్తవానికి రమజాన్ కాదు. ఆత్మకు నూతనోత్తేజాన్ని కలిగించకుండా గడిచినది తహ్‌రీకె జదీద్ కాదు.**" (జుమా ప్రంసంగము: దివి 4 నవంబరు 1938)

ఈ విషయము గురించి 11 నవంబరు 1938 తేదీన ప్రసంగించిన ఖుత్బా చివరలో తహ్‌రీకె జదీద్ చందాదారుల కొరకు ప్రత్యేక దుఆలకు పిలిపునిచ్చుచు ఇట్లు తెలిపిరి.

"రమజాన్ మాసములో రానున్న తుది పక్షము రోజులను గత తహ్‌రీకె జదీద్ త్యాగాలకు కృతజ్ఞతలు తెలుపటకు, భవిష్యత్తులో శక్తి లభించుటకు వినియోగించుము. గతములో త్యాగము సమర్పించు అనుగ్రహము పొందిన వారు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపవలెను. దుఆ చేయు ప్రతి వ్యక్తి త్యాగము చేసిన ప్రతి ఒక్కరి కొరకు దుఆ చేయవలెను. ధర్మ వైభవము, జమాఅతు అభివృద్దికై తాను సమర్పించిన త్యాగము వలన అల్లాహ్ అతని పై అనుగ్రహములు, వరములు కురిపించుగాక! ఎంతటి ప్రేమ, స్వచ్ఛతతో అతడు అల్లాహ్ మార్గములో త్యాగము చేసినాడో అదే స్థాయిలో అతనికి అల్లాహ్ ప్రేమ, శుభములు కలుగుగాక!" (అల్ ఫజల్: 15 నవంబరు 1938, పేజి 4)

దిన పత్రిక అల్‌ఫజల్ 29 నవంబర్ 1938 ప్రకటన ప్రకారము అహ్మదియ్య సంస్థ నిష్ఠాపరులైన సభ్యులు రమజాన్ మాసపు 15 రోజులలోనే తమ వాగ్దానము మేరకు తహ్‌రీకె జదీద్ చందాను 100% అందించి అల్లాహ్ అనుగ్రహ, శుభములను పొందుటకు ప్రయత్నించు ఆచారము కొనసాగుచున్నది. అల్లాహ్ దయ వలన మనము మన జీవితములో మరొకసారి ఆకాశపు ఏనలేని అనుగ్రహములు, శుభములు గల రమజాన్ మాసములో అడుగు పెట్టబోవుచున్నాము. కావున తహ్‌రీకె జదీద్ సహాయకులు జమాఅతు గత గొప్ప సాంప్రదాయమును కొనసాగించుచు **20 రమజాన్ అనగా 16 జూన్ వరకు తాము వ్రాయించిన చందాలను పూర్తిగా అందించి హజత్ర్ అమీరుల్ మూమినీన్ గారి ఆమోదిత దుఆల నుండి కూడ పెద్ద భాగము పొందగలరు.** అల్లాహ్ మనందరికి ఈ అమూల్యమైన అనుగ్రహము ప్రసాదించుగాక!ఆమీన్

గౌ॥ జిల్లా/స్థానిక అమీర్లు, అధ్యక్షులు/తహ్‌రీకె జదీద్ కార్యదర్శులు, ముబల్లిఘ్ ఇంచార్జి గార్లను కోరునది ఏమనగా! దయచేసి తమ తమ జమాఅతులలో వంద శాతం చందా చెల్లించిన వారి జాబితాలను 05 జూన్ 2018 లోపు పోస్టు ద్వారా, 10 జూన్ 2018 వరకు ఫ్యాక్స్ లేదా ఇ-మెయిల్ ద్వారా వకాలతె మాల్ తహ్‌రీకె జదీద్ ఖాదియాన్‌నకు పంపగలరు. ఇటుల అన్ని జమాఅత్‌లను కలిపి ఒకే జాబితా 29 రమజాన్ సామూహిక దుఆ కొరకు సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారికి పంపబడును. జజాకుముల్లాహ్.

---

గౌ॥ అమీర్/ సదర్ / ముబల్లిఘ్ ఇంచార్జి గార్లకు ఈ సర్కులర్ పంపుచూ ముఖ్యమైన ఈ పిలుపును 18,25 మే, 01 జూన్ 2018 జుమా (రెండవ) ఖుత్బాలో వినిపించగలరని మనవి.

ఇట్లు

వకీలుల్ మాల్ తహ్‌రీకె జదీద్ ఖాదియాన్.

# జుమా ప్రసంగము

ఈ సూక్తి ఒక సంపూర్ణ ఆదర్శము. ఒక విశ్వాసిలో ఉండవలసిన ప్రత్యేకతలన్నిటిని ఈ సూక్తి స్పష్టము చేయుచున్నది. ఒక స్వచ్ఛమైన ముసల్మానుడు కాకుండ మరేవరు ఈ విషయాలను ఆచరించెదరు. అల్లాహ్ తఆలా సూచించిన ఈ మూడు విషయములు లేదా విశిష్టతలు ఎవరిలోనైనా వున్నచో అతని జీవితములో విప్లవము ఏర్పడవచ్చును. అలాంటి వ్యక్తి కేవలం తన జీవితంలోనే కాకుండా, సమాజములో కూడ ఒక విప్లవాన్ని సృష్టించినవాడగును. ఆ మూడు విశిష్టతలు ఇలా గలవు. అల్లాహ్ వైపు ఆహ్వానించుట, సత్కర్మలు చేయుట, వినయ, విధేయతను చూపుతు నేను అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త బోధనలన్నిటిని ఆచరించువాడనని లేదా ఆచరించుటకు సాధ్యనమైనంత వరకు కృషి చేస్తానని ప్రకటించవలెను.

“ఇది అల్లాహ్ తాలా సాంప్రదాయం. భూమిపై మానవున్ని సృష్టించిన నాటి నుండి ఈ సాంప్రదాయము ఈ విధముగానే కొనసాగుతూ వస్తుంది. అతడు తన ప్రవక్తలకు, అవతార పురుషులకు సహాయ సహకారములను అందించును. వారిని విజేయులను చేయును. ఈ విషయమును అతడు ఇట్లు తెలిపెను. كَتَبَ اللّٰهُ لَاَغۡلِبَنَّ اَنَا وَرُسُلِیۡ

కేంద్ర, స్థానిక ప్రచార కార్యదర్శులు, ఇతర పదవిదారులు పరిస్థితుల కనుగుణంగా ప్రచారము కొరకు ప్రణాళిక రచించవలెను. ప్రతి అహ్మది, ఖుద్దామ్, అన్సార్, లజ్న కూడ ప్రచారముకై సమయము కేటాయించవలెను. గత ఏడు, ఎనిమిది వందల సం॥ల క్రితం ఇక్కడి ముస్లిములను ఖడ్గ భయముతో క్రైస్తవులుగా మార్చివేసిరి. కాని మనము ప్రేమ, అనురాగము, ఇస్లాం అందమైన బోధన ద్వారా వారి హృదయములను జయించవలెను. జమాఅత్ పరిచయం, ఇస్లాం ప్రచారం ఇక్కడ నేడు చాలా విశృతస్థాయిలో జరుగుచున్నది. టీ.వి చానల్ మరియు పత్రికల వారు జమాఅత్‌ను గూర్చి ప్రచురిస్తున్నారు.

ఒక నిజమైన విశ్వాసికి అల్లాహ్ తఆలా అప్పగించిన కార్యము అనగా అల్లాహ్ వైపు ఆహ్వానమును మేము కూడ పూర్తి చేయాలనే ఒక ఉత్తేజము ఏర్పరచవలసిన అవసరమున్నది. ఒక బాధ్యతతో, ఉత్సాహంతో ఈ కార్యక్రమములో పాల్గొనవలసి ఉన్నది. ప్రచార మార్గములను అన్వేషించు బాధ్యత అందరి కంటే ఎక్కువ మురబ్బీలపై గలదు. అనంతరం జమాఅత్ సభ్యులకు తెలిపి, వారిని తమకు తోడుగా తీసుకెళ్లగలరు. జాతీయ స్థాయి ప్రచార కార్యదర్శి ప్రచార విషయంలో చాలా ఆందోళనను వ్యక్తపర్చుచున్నారు.

ఎర్రటి ఒంటే ఆ కాలంలో చాలా విలువైనది. ఎర్రటి ఒంటేను కల్గి ఉన్నవారు ధనవంతులలో లెక్కింపబడేవారు. అందుకే ఈ ప్రాపంచిక ఆస్తి పాస్తులు చాలా అల్పమైనవి. వీటికి ఎలాంటి విలువ లేదు. కనుక మీరు ప్రచారము చేసి ఇతరులు సన్మార్గము పొందుటకు కారకులగుమని హుజూర్ (స) హితోపదేశం చేసిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశ ప్రచారము, విజయములో అల్లాహ్ తఆలా మనందరిని భాగస్వాములుగా చేయునుగాక! పశ్చత్తాపము, ఇస్తిగ్ఫార్ చేయుచు, దుఆలు చేయుచు మనము ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించవలెను. దైవ హక్కులు, ప్రజా హక్కులను చెల్లించువారమగుదుము గాక! ఈ హక్కులే సత్కర్మలను ఆచరించుటకు సూచించు చుండును. అల్లాహ్ తఆలా వాగ్దానముల మేరకు ఇస్లాం విజయ రోజులను కూడ చూచువారమగుదుము గాక! ఇన్ షా అల్లాహ్. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్)

**సయ్యిదానా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 20 ఏప్రిల్ 2018 ( 20 షహదత్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

وَمَنْ اَحْسَنُ قَوْلًا مِّمَّنْ دَعَآ اِلَى اللّٰهِ وَعَمِلَ صَالِحًا وَّقَالَ اِنَّنِیْ مِنَ الْمُسْلِمِيْنَ ○

ఈ సూక్తి అనువాదమిట్లు గలదు. అల్లాహ్ వైపు పిలుచు, సత్కార్యములొనరించు వాని కంటే ఉత్తముడు ఎవరుండగలడు. మరియు ఇట్లనును. నిశ్చయముగా నేను సంపూర్ణ విధేయులలోని వాడను.

(హామీం అస్సజ్దహ్:34)

ఈ సూక్తి ఒక సంపూర్ణ ఆదర్శము. ఒక విశ్వాసిలో ఉండవలసిన ప్రత్యేకతలన్నిటిని ఈ సూక్తి స్పష్టము చేయుచున్నది. ఒక స్వచ్ఛమైన ముసల్మానుడు కాకుండ మరేవరు ఈ విషయాలను ఆచరించెదరు. అల్లాహ్ తఆలా సూచించిన ఈ మూడు విషయములు లేదా విశిష్టతలు ఎవరిలోనైనా వున్నచో అతని జీవితములో విప్లవము ఏర్పడవచ్చును. అలాంటి వ్యక్తి కేవలం తన జీవితంలోనే కాకుండా, సమాజములో కూడ ఒక విప్లవాన్ని సృష్టించినవాడగును. ఆ మూడు విశిష్టతలు ఇలా గలవు. అల్లాహ్ వైపు ఆహ్వానించుట, సత్కర్మలు చేయుట, వినయ, విధేయతను చూపుతు నేను అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త బోధనలన్నిటిని ఆచరించువాడనని లేదా ఆచరించుటకు సాధ్యనమైనంత వరకు కృషి చేస్తానని ప్రకటించవలెను.

ఈ విషయములలో మొదటి విషయము, ఒక విశ్వాసిని ధార్మిక విద్య నేర్చుకొని, ఇతరులకు నేర్పించువాడిగా తీర్చిదిద్దును. అంతేగాకా అల్లాహ్ తాలా హక్కులు ఏమిటి?, వాటిని మీరు ఏ విధముగా తీర్చవలెను అనే విషయములను ప్రపంచానికి చాటి చెప్పమని కూడ నేర్పుతుంది. అల్లాహ్ తాలా ఒకరిపై మరొకరికి ఎలాంటి హక్కులను కల్పించెను?, వాటిని మీరు ఏ విధముగా నెరవేర్చవలెను? అనే విషయాలను కూడ బోధిస్తుంది. ఇతరుల శ్రేయస్సు కోరు హృదయమున్నప్పుడే ఇతరులకు తెలియజేయాలనే శ్రద్ధ కల్గుతుంది. ఇతరులను షైతాన్ పిడికిలి నుండి రక్షించుటకు మనసులో ఒక వ్యాకులత, శ్రద్ధ ఉన్నప్పుడే ఇతరులకు నేర్పించేందుకు ఆసక్తి కలుగును. దైవభక్తుల వర్గమును విస్తృత పర్చాలనే ఆలోచన ఉన్నప్పుడే ఇది సాధ్యమగును. అనేక ఆసక్తులను, అభిరుచులను ఎరవేసి అల్లాహ్ నుండి దూరం చేయాలని ప్రణాళికలు రచించిన షైతాన్ ఎత్తుగడల నుండి ఇతరులను రక్షించుటకు ఈ విశిష్టతలు గలవారు లేదా అల్లాహ్ సామీప్యమును ఆశించువారు, ఒక ఉత్సాహం, ఒక పట్టుదల ఉన్నవారు, దైవభీతి కలిగి, అతని అనుగ్రహమును అన్వేషించు వారే ఈ విధమైన ప్రయత్నములు, కృషి చేయగలరు.

రెండవ విశిష్టత సత్కర్మలు చేయుట. అనగా అల్లాహ్ తఆలా, అతని దాసుల హక్కుల వైపు దృష్టి సారించడమే కాక స్వయముగా తానొక ఆదర్శముగా నిలిచి ఇతరులకు స్ఫూర్తిగా నిలువవలెను. లేనిచో మీ ధార్మిక విద్య కూడ నిరుపయోగమగును. అల్లాహ్ తఆలా వైపు ఆహ్వానించు సేవ కూడ నిష్ప్రయోజనమై అసఫలమగును. ఒకవేళ ఈ పరిస్థితియే ఏర్పడినచో అల్లాహ్ వైపు ఆహ్వానించు ప్రయత్నములన్నియు నిరుపయోగమగును. అల్లాహ్ తాలా ప్రీతి కూడ లభించదు.

మూడవ విశిష్టతను ఇట్లు తెలిపెను. అనగా స్వచ్ఛమైన విశ్వాసుడు

నేను సంపూర్ణ విధేయులలోని వాడనని, అనగా అల్లాహ్, అతని ప్రవక్త ఆదేశములను సంపూర్ణముగా విశ్వసించడమే కాక నా జీవితములో భాగముగా చేసుకుంటానని, నేను ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చాను లేదా నిచ్చెదనని ప్రకటించవలెను. విధేయతలో వర్తమాన ఖలీఫాను, జమాఅత్ వ్యవస్థను అనుసరించడం కూడ వచ్చును. అంతేగాని నేను చాలా అధికముగా ప్రచారం చేయుచున్నాను, నాకు ధార్మిక విద్య పట్ల చాలా అవగాహన గలదు, నాకు ఎలాంటి వ్యవస్థ యొక్క అవసరం లేదని తెలుపుకోవడం అల్లాహ్ తాలాకు ఏ మాత్రం నచ్చదు. ఈ కాలములో అల్లాహ్ తఆలా ఒక జమాఅత్‌ను స్థాపించదలచెను, కనుక అతడు స్థాపించెను. అట్టి జమాఅత్‌తో తప్పకుండ మమేకం కావలెను. అల్లాహ్ వైపు ఆహ్వానించడం చాలా మంచి పనియే, కాని **"ఇన్ననీ మినల్ ముస్లిమీన్"** అనగా నేను విధేయత యొక్క ఉన్నత ప్రామాణికములను స్థిరపర్చుతూ వాటిని ఆచరించువాడనని ప్రకటించుకోవడం కూడ తప్పని సరియగును.

అదే విధముగా వినయ, విధేయతల ప్రామాణికత స్థాయి ఉన్నతముగా ఉన్నప్పుడే సత్కర్మలు, పుణ్యకార్యములు, దైవభీతి స్థాయిలు కూడ లభించును. సత్కర్మలు చేయువారిగా లేదా ధార్మిక సేవలు చేయువారిగా బాహ్యాముగా కనిపించే కొందరి అంతము సంతృప్తికరముగా ఉండకపోవడము కొన్ని సందర్భాలలో కనిపించును.

అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఒక విశ్వాసి, ఒక ఉత్తమమైన వాక్కు పలుకువారు,
ఉన్నత ప్రామాణికమును నెలకొల్పువారు నేను వినయ, విధేయతలను గలవాడను, నేను అల్లాహ్ తాలా ఏర్పర్చిన వ్యస్థను పూర్తి వినయ, విధేయతలతో అనుసరిస్తున్నానని ప్రకటించుకున్న తరువాతయే వారి అంతము మంచిదగును. మనము ప్రచారములో సఫలమైనప్పుడు, మన పుణ్యములు సత్కర్మలు అయినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తరువాత ఖిలాఫత్ వ్యవస్థ పట్ల పూర్తి విధేయులైనప్పుడు, ఖిలాఫత్ అధ్వర్యములో కొనసాగుచున్న వ్యవస్థకు సహకరించు వారమైనప్పుడే అహ్మదీయులమైన మనము ఈ విధేయతతో కూడిన సంపూర్ణ ప్రమాణములు ఏర్పర్చిన వారమగుదుము. అంతేగాకా జమాఅత్ యొక్క ప్రతి సభ్యుడు, ప్రతి పదవి దారుడు, ప్రతి సేవకుడు, మురబ్బీలందరు వ్యవస్థను అర్థము చేసుకొని, ఒకరు మరొకరి హక్కులు చెల్లించినప్పుడే మన వ్యక్తిగత, సమైక్య ప్రయత్నములలో శుభములు కలుగును.

అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు, ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను పంపెననుటలో ఎలాంటి సందేహము లేదు. దైవ వాగ్దానముల మేరకు వారి ద్వారా ఏ పనులు పూర్తి కావలసి వున్నయో అవి తప్పక పూర్తి అగును. కొన్ని వారి జీవితములోనే పూర్తి అయ్యెను, మరి కొన్ని వారు పరమపదించిన తరువాత పూర్తి కావలసి వుండెను, అగుచున్నవి. వారి ద్వారా ఇస్లాం సందేశము ప్రపంచ నలుమూలలలో వ్యాపించుచున్నది. సత్యవంతులు క్రమేణ అహ్మదియ్యత్ ఇస్లాంలో ప్రవేశించుచున్నారు. ఏ లక్ష్యము కోసం అల్లాహ్ తాలా తన ప్రవక్తలను అవతరింపజేయునో ఆ లక్ష్యమును అతడు తప్పక పూర్తి చేయును.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లనెను. كَتَبَ اللّٰهُ لَاَغْلِبَنَّ اَنَا وَرُسُلِي (అల్ ముజాదిలా: 22) అనగా నేను, నా ప్రవక్త తప్పక విజయులగుదుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంపై కూడ అనేక సార్లు ఈ సువార్తవాణి అవతరించినది. వారి (అ) ని ఉద్దేశించి కూడ అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను.

(తజ్కిర పుట: 84, ఎడిషన్ 4)

ఈ సూక్తిని విశ్లేషిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి:

"ఇది అల్లాహ్ తాలా సాంప్రదాయం. భూమిపై మానవున్ని సృష్టించిన నాటి నుండి ఈ సాంప్రదాయము ఈ విధముగానే కొనసాగుతూ వస్తుంది. అతడు తన ప్రవక్తలకు, అవతార పురుషులకు సహాయ సహాకారములను అందించును. వారిని విజేయులను చేయును. ఈ విషయమును అతడు ఇట్లు తెలిపెను. كَتَبَ اللّٰهُ لَاَغْلِبَنَّ اَنَا وَرُسُلِي (అల్ ముజాదిలా: 22). విజయము అనగా ఏ విధముగానైతే దేవుని ఆధిపత్యంను భూమండంపై సుస్థిరపర్చాలనే సంకల్పముతో ప్రవక్తలు, అవతారులు అవతరించెదరో వారి సంకల్పమును ఎవరుకూడ ఎదురించలేక పోవుదరు. అదే విధముగా అల్లాహ్ తాలా కూడ శక్తి వంతమైన నిదర్శనాలను ప్రదర్శించి వారరి సత్యతను నిరూపించును. ఏ సత్యమార్గమును ప్రపంచములో స్థిరపర్చాలని నిశ్చయించుకొనునో దానిని అతడు తన ప్రవక్తల హస్తముల ద్వార విత్తించును. "

(అల్ వసియ్యత్ , రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 304)

మరల వారిట్లు తెల్పిరి: "అతడు అతని అవతారులు ఎల్లప్పుడు విజయులవుదురని అల్లాహ్ తాలా ఆదిలోనే లిఖించిపెట్టెను. దానిని తన సాంప్రదాయముగా, చట్ట శాసనముగా నిశ్చయించెను." హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తనను గూర్చి ఇట్లు తెల్పుకొనిరి: " నేను అతని అవతారున్ని. అనగా దైవాంశభూతుడిని. అది కూడ నూతన ధర్మశాస్త్రము రహితముగా, నూతన వాగ్దానముల రహితముగా, నూతన నామరహితముగా. నేను కేవలం నబియేకరీం ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతితో, వారికి అంకితుడినై, వారి (స) ప్రతి రూపముగా అవతరించాను. అందుకే నేను ప్రకటిస్తున్నాను. అనాది నుండి అనగా ఆదమ్ కాలము నుండి ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు ఎల్లప్పుడు ఈ సూక్తి భావము నిజమయ్యేను. కనుక ఇప్పుడు కూడ నా విషయంలో కూడ ఇది నిజమగును."

(నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 380-381)

కావున అల్లాహ్‌తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వార ఏ మొక్కను ప్రపంచపు నలుమూలలలో నాటింపజేయాలని చూసెనో ఆ మొక్క ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ధర్మశాస్త్రపు మొక్క. దాని పరిపూర్ణత, వ్యాప్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలముతో ముడిబడి యున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిన విధముగాఏ సత్యమార్గమును ప్రపంచములో వ్యాపింపజేయాలని అల్లాహ్ తాలా నిశ్చయించునో దానిని తన ప్రవక్తల హస్తముల ద్వార విత్తించును. సంపూర్ణ ఇస్లాం వ్యాప్తి అను విత్తనమునే అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వార విత్తించెను. అంతేగాకుండా కొన్ని ప్రాంతాలలో పచ్చని పంటలను కూడ వారి(అ)కి అల్లాహ్ తాలా చూపించెను. వారు విత్తిన ఆ బీజపు మొక్కలు వారి తదుపరి ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా ప్రపంచములో వ్యాపించుచున్నవి. ఒక రకముగా చెపుకోదలచినచో అల్లాహ్ తాలా వారి (అ) ద్వారా విత్తించిన బీజములు నేడు ప్రపంచములో గల ఇతర దేశాలకు వ్యాపించుచున్నవి. రైతులకు ఈ విధానం పట్ల అవగాహన గలదు. ఇక్కడ కూడ ఈ విధానం అమలులో ఉన్నది. నర్సరీల ద్వారా మొక్కలను పెంచి వాటిని ఇతర ప్రాంతాలకు తీసుకెళ్ళి నాటడం జరుగుతుంది. అదే విధముగా వారి (అ) పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క విజ్ఞాన, వివేకములతో కూడిన విశ్లేషణల నర్సరీలు, పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా వారు మనకు అందించిన ఇస్లాం స్వచ్ఛమైన బోధనలు ప్రపంచ నలుమూలలలో వ్యాపింపజేయడం జరుగుతుంది. ప్రపంచము కూడ ఇస్లాం యొక్క సుందరమైన బోధనలకు ప్రేరేపితమవుతుంది.

కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఇస్లాం సుందరమైన బోధనలు వ్యాపించాలి, వ్యాపిస్తున్నాయి అనే విషయంలో ఎలాంటి సందేహము లేదు. ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా వారికి అనేక సార్లు తన సువార్తల ద్వారా శుభవార్తలను అందించెను. వాటిలో ఒకటి كَتَبَ اللّٰهُ لَاَغْلِبَنَّ اَنَا وَرُسُلِي. దీనిని గూర్చి తెల్పినాను. ఇది కాకుండా చాలా సువార్తవాణులు గలవు. వాటిలో ఒకటి రెండింటిని మీముందు ప్రస్తావించెదను. ఉదా॥ అతడిట్లనెను. ينصركم الله في دينه (తజ్కిర, పుట 574, ఎడిషన్ 4) అనగా అల్లాహ్ తఆలా తన ధర్మములో నీకు సహకరించును. అనగా నీవు చేపట్టుచున్న కార్యము అల్లాహ్ తాలా యొక్క ధర్మకార్యము, ఇస్లాం ధర్మము. దానిని మరొక దైవవాణీ ఇట్లు గలదు. ينصرك الله من عنده (తజ్కిర పుట: 39, ఎడిషన్ 4) అనగా అల్లాహ్ తఆలా తన వైపు నుండి నీకు సహకరించును. మరొక దైవవాణి ఇట్లుగలదు. "నీకు భూమి అంచుల వరకు గౌరవము ప్రసాదింతును" (తజ్కిర పుట

149, ఎడిషన్ 4). ఇస్లాం యొక్క సందేశమును వ్యాపింపజేయడం వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు గౌరవము దక్కును. ఈ గౌరవము కూడ అల్లాహ్ తాలా వైపు నుండి లభించును. మరొక దైవవాణి గలదు. ఈ దైవవాణి చాలా ప్రచురణలో ఉన్నది. అన్ని చోట్ల ఈ దైవవాణిని తెలుపుకోవడం జరుగుతుంది. ఆ దైవవాణిని గూర్చియే నేను తెలుప దలచుకున్నాను. ఆ దైవవాణి "నేను నీ ప్రచారమును ప్రపంచ నలుమూలల వరకు అందింతును" (తజ్కిర, పుట 260, ఎడిషన్ 4). ప్రతి ఒక్కరికి తెలుసును. ప్రతి ఒక్కరు చెప్పుకుంటారు. వారి సందేశము ప్రపంచములో వ్యాపించుననుటలో ఎలాంటి సందేహము లేదు. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికునిగా, ఒక వీరునిగా ప్రపంచము వారిని గుర్తించును, గుర్తించుచున్నది కూడ.

నేడు ఎమ్.టి.ఏ. ద్వారా అల్లాహ్ తఆలా స్వయముగా ప్రపంచములో ప్రచారమును అందించడం మనము చూస్తున్నాము. నేను గతంలో కూడ ఈ విషయమును మీకు ఎన్నో సార్లు తెల్పినాను. ప్రాపంచిక పరముగా చూసినచో మనము ఒక టీ.వి చానల్ నడుపుతామని నేటికి కూడ ఊహించలేని పరిస్థితి. అందుకు తగిన వనరులు మన వద్ద లేవు. కాని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేయబడిన వాగ్దానముల ఫలితముగా, నేడు 24 గంటల పాటు ప్రసారాలు కొనసాగుచున్నాయి. ప్రపంచములో గల అనేక భాషలలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ప్రపంచ నలుదిశల వరకు కార్యక్రమాలు చేరుతునన్నాయి. ప్రపంచపు అన్ని చివరల వరకు నా ప్రసంగాల అనువాదం చేరుతుంది. ఆరు నుండి ఏడు భాషల వరకు ప్రత్యక్షముగా నా ప్రసంగాలకు తోడుగా అనువాదంలు జరుగుచున్నాయి. నా ఖుత్బాలు, ఎమ్.టి.ఏ.లోని వివిధ కార్యక్రమముల ద్వారా అనేక మంది నిర్మలహృదయులు అహ్మదియ్యత్‌లో ప్రవేశించుచున్నారు.

ఎమ్.టి.ఏ. ద్వారా ప్రసారమయ్యే నా ఖుత్బాలు మరియు ఇతర కార్యక్రమాలు ఏ విధముగా తమపై ప్రభావాన్ని చూపాయో, ఏ విధముగా వారు అహ్మదియ్యత్ వైపు ఆసక్తిని చూపారో, ఏ విధముగా వారికి అల్లాహ్ తాలా అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును కల్పించినాడో తెల్పుచూ అనేకుల నాకు లేఖలు వ్రాస్తున్నారు. రెండు మూడు రోజుల క్రితం ......... మురబ్బి గారు మరియు ఒక నూతన అహ్మదీ సోదరుని కార్యక్రమము ఎం.టి.ఏ లో ప్రసారమవుచుండెను. వారిట్లు తెల్పిరి. అహ్మదియ్యత్‌ను గూర్చిన పరిచయం ఏర్పడినప్పటికి బైఅత్ చేయుటకు వెనుకాడుచుంటిని. జుమా ప్రసంగాలు విన్న తరువాత కొంత సంతృప్తి లభించింది. వాటి ఫలితముగా బైఅత్ చేయాలనే ప్రోత్సాహం కూడ నాలో కలుగసాగింది. ఇవి అల్లాహ్ తఆలా పనులు, వారి వాగ్దానములు. ఇవి తప్పక పూర్తి అగును. ఇన్‌షాఅల్లాహ్. ఇందులో మన లేదా మరొక వ్యక్తి యొక్క స్వీయ ప్రయత్నం గాని లేకుండెను. కాని అల్లాహ్ వైపు ఆహ్వానించువారే ఉత్తమమైన విశ్వాసులని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. కావున అల్లాహ్ తాలా తాను చేయాలనుకున్న పనిలో, చేయుటకు నిచ్చయించుకున్న పనిలో మలను కూడ భాగస్వాములను చేయాలని నిచ్చయించుకున్నాడు. అల్లాహ్ తాలా పుణ్యములో మనలను భాగస్వాములను చేయాలని భావిస్తున్నాడు. కావున అల్లాహ్ తఆలా తన బాధ్యతగా తీసుకున్న పని గురించి ప్రతి అహ్మది ప్రాముఖ్యత నివ్వవలెను. దీనిలో భాగస్వాములై మనము పుణ్యము పొందవచ్చును. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందువారు కావలెను.

కావున ఇక్కడ స్పెయిన్‌లో ఉంటున్న మీరందరు సమయము కేటాయించవలెను అనగా నెలకు కనీసం ఒకటి రెండు రోజులు ప్రచారము కొరకు కేటాయించవలెను. ఇక్కడి ప్రజల ఆలోచనల విధానమును బట్టి ప్రచారము కొరకు వివిధ పద్ధతులను అన్వేషించగలరు. స్పెయిన్‌కు చెందిన ఒక నూతన అహ్మదీయుడు రెండు మూడు రోజుల క్రితం నన్ను కలుసుకొనుటకు నా వద్దకు వచ్చి తన అభిప్రాయమును ఇట్లు తెలిపెను. ఇక్కడ ప్రచారం చేయవలసిన స్థాయిలో ప్రచారం చేయడం జరుగడం లేదు. జమాఅత్ చేయడం లేదు. వారి దృష్టిలో ఒకరిద్దరు మురబ్బిలు తప్ప మరేవరు కూడ స్పెయిన్ ప్రజల మనోభావాలను గుర్తించిన కూడ వారికి అనుగణముగా ప్రచారం చేయడం లేదు. నేటి పరిస్థితులలో యూరప్ దేశస్థుల వలే ఇక్కడి ప్రజలు కూడ ఇస్లాం ధర్మమును గూర్చి భయాందోళనకు గురి అవుచున్నారు. యూరప్ ప్రభావం ఇక్కడ కూడ గలదు. కాని చాల కాలము వరకు ఇక్కడ స్పెయిన్‌లో ముసల్మానులు జీవితం కొనసాగించినందున అంతర్గతముగా ముసల్మానులతో ఒక రకమైన అనుబంధము కూడ గలదు. కేవలం ఆ అనుబంధమును ప్రేరేపించవలసిన అవసరమున్నది. ప్రత్యేకించి ఇందిలీస్ రాష్ట్ర ప్రాంతాలలో.

కేంద్ర, స్థానిక ప్రచార కార్యదర్శులు, ఇతర పదవిదారులు పరిస్థితుల కనుగుణంగా ప్రచారము కొరకు ప్రణాళిక రచించవలెను. ప్రతి అహ్మది, ఖుద్దామ్, అన్సార్, లజ్న కూడ ప్రచారముకై సమయము కేటాయించవలెను. గత ఏడు, ఎనిమిది వందల సం॥ల క్రితం ఇక్కడి ముస్లిములను ఖడ్గ భయముతో క్రైస్తవులుగా మార్చివేసిరి. కాని మనము ప్రేమ, అనురాగము, ఇస్లాం అందమైన బోధన ద్వారా వారి హృదయములను జయించవలెను. జమాఅత్ పరిచయం, ఇస్లాం ప్రచారం ఇక్కడ నేడు చాలా విశృతస్థాయిలో జరుగుచున్నది. టీ.వి చానల్ మరియు పత్రికల వారు జమాఅత్‌ను గూర్చి ప్రచురిస్తున్నారు. ఖీర్బ పత్రిక బహుశా సంపాదకులు లేదా మేనజర్ గారు నన్ను కలుసుకోవడం కొరకు వచ్చిరి. జమాఅత్‌ను గూర్చి ఏ విధముగా ప్రచురించబడుతందో వారు ఒక నమూనను నాకు చూపినారు. ఒక పేజి మొత్తం ప్రచురించడం జరిగింది. లండన్‌లో శాంతి సదస్సు ఏర్పాటు చేసినప్పుడు ఇక్కడి టీ.వి చానల్ మరియు పత్రిక ప్రతినిదులు కూడ అందులో పాల్గొనిరి. టీ.వి చానల్ ప్రతినిదులు నా ఇంటర్వ్యూ కూడ తీసుకున్నారు. ఇక్కడి వచ్చిన తరువాత జమాఅత్‌ను గూర్చి, జమాఅత్ ప్రవేశపెట్టుచున్న ఇస్లాం శాంతియుత బోధనలను గూర్చి ఒక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రసారం చేయడం జరిగింది. నా ఇంటర్వ్యూలోని కొంత భాగాన్ని కూడ ఆ కార్యక్రమములో చూపించడం జరిగింది. కావున నేటికి 35, 40 సం॥ల క్రింత వున్న పరిస్థితి ఇప్పుడు స్పెయిన్‌లో లేదు.

నేడు సందేశము అందించడములో లోపము వున్నచో అది మనలోనే వున్నది. ఇక్కడి వివిధ నగరములలో అనగా మొరాకు, ఇతర అరబ్ దేశముల ప్రజలు ఇక్కడికి వచ్చి నివాసముంటున్నారు. అరబ్బి మాట్లాడేవారిచే వారి ప్రాంతములో ప్రచారము చేయవలెను. అరబి లిటరేచర్ పంచి పెట్టవలెను. గత కొన్ని సంవత్సరాలుగా యూ.కే మరియు జర్మన్ జామియాలో నుండి విద్యను ముగించి, షాహిద్ డిగ్రిని పూర్తి చేసుకొని మైదానంలోకి విచ్చేయుటకు సిద్ధముగా ఉన్న విద్యార్థులను ముందుగా ఇక్కడికి స్పెయిన్‌కు పంపడం జరుగుతుంది. వారు ఇస్లాం అహ్మదియ్యత్‌లను గూర్చిన పరిచయంతో కూడిన స్పెయిన్ లిటరేచర్‌ను అక్కడి వివిధ పట్టణాలలో పంచిపెట్టడం జరుగుతుంది. బహుశా నాకు తెలిసినంత వరకు ఇప్పటి వరకు ముప్పై లక్షలకు పైబడి లిటరేచర్ పంచిపెట్టడం జరిగింది. స్పెయిన్ ప్రజలు చాలా ఆసక్తితో లిటరేచర్‌ను తీసుకుంటున్నారని, ఎంతో మర్యాద పూర్వకముగా కలుస్తుంటారని, వాటిని చదువుతంటారని, చాలా తక్కువ శాతం ప్రజలే వాటిని విసిరి వేస్తారని, అధికులు వాటిని చూస్తుంటారు, చదువుతుంటారు, తమ జేబులలో దాచుకుంటారని క్రొత్త మురబ్బీలు

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

మరియు ఇక్కడికి వచ్చే జామియ విద్యార్థులు అందరు తెల్పుచున్నారు.

అదే విధముగా ఇక్కడి స్పేయిన్‌కు చెందిన ఒక మహిళ అహ్మదియ్యత్‌ను స్వీకరించినది. ప్రస్థుతం వారు లండన్‌లో నివాసం ఉంటున్నారు. వీరు అక్కడ మన నూతన అహ్మదీయ కార్యదర్శుల వారి భార్య. వారి భర్త ఇక్కడే ఉంటున్నారు. వారి కుటుంబీకులు, వారి తల్లిదండ్రులు అందరు ఇక్కడే ఉన్నారు. వారు కూడ ఇక్కడి వచ్చినప్పుడు అనేక పాఠశాలలకు, విశ్వవిద్యాలయాలకు, కళాశాలలకు వెళ్ళి ప్రచారం చేస్తుంటారు. వారు లండన్ నుండి ఇక్కడికి వచ్చి ఏ విధముగా జమాఅత్ సందేశమును, ఇస్లాం బోధనలను వ్యాపింపజేయాలని అవకాశాల కోసం ఎదురు చూస్తుంటారు. అలాంటప్పుడు ఇక్కడ నివాసముంటున్న వారు, మురబ్బీలు ఇలాంటి అవకాశాల కోసం ఎందుకు ప్రయత్నించడం లేదు. ఏది ఏమైనప్పటికి ఇక్కడ నివాసముండే అహ్మదీ పదవిదారులు, మురబ్బీలు ఈ విషయంలో ఒక పటిష్ట, వరుస కార్యాచరణను నిర్వహించవలెను. మీ దృష్టిలో ప్రచారమునకు అనుగుణమైన మార్గలు ఏమైన ఉన్నచో వాటిని వ్రాసి నాకు పంపగలరని నేను ఆ నూతన స్పేయిన్ అహ్మదీయురాలికి కూడ తెలిపాను. వారి నుండి సలహాలు రాగానే వాటిని కూడ ఇక్కడికి పంపించెదను. ఒకవేళ అవి ఆచరణకు అనువైనవే అయినచో, ఆ విధానాలు మీకు అర్థమైనచో వాటిననుసరించి ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోగలరు. కాని అన్నింటికన్న ముఖ్యమైనది పరస్పరం సహకరించుకోవలసిన అవసరమున్నది. వ్యక్తిగతాన్ని ప్రక్కకు పెట్టి జమాఅత్ ప్రయోజనములకు ప్రాధాన్యతనివ్వవలసిన అవసరమున్నది. అహ్మదీయులమైై మనము మన బాధ్యతలను నిర్వహించవలసిన అవసరమున్నదని గ్రహించవలెను. ఒక ప్రత్యేకమైన ఉత్సాహంతో, అభిమనంతో, శ్రద్దతో బాధ్యతను నెరవేర్చవలసి ఉన్నది. సంవత్సరం తరువాత క్రొత్త మురబ్బీలు ఇక్కడికి వచ్చి నెల రోజులు లిటరేచర్ పంచిపెట్టడంతో ఉద్దేశము పూర్తి కాదు. నేను వారిని ఇక్కడికి ఎందుకు పంపుచున్నానగా ఒక రకముగా మీకు సహాయం అందును, ఎందుకనగ ఇక్కడ జమాఅత్ సభ్యుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. రెండవది దీని ద్వారా మీలో కూడ ప్రచారం చేయాలనే ఉత్సాహం పెరుగుతుంది. మాట్లాడే విధానం తెలియకపోవడం వలన ఎదురయ్యే సమస్యలు, భయాందోళనలు కూడ దూరమైపోవును. ఫలితముగా మీరందరు ప్రచార కార్యక్రమాలలో పాలుపంచుకోగలరు. ఇక్కడికి వచ్చే నూతన మురబ్బీలకు ఇక్కడి భాష తెలియదు. అయినా కూడ వారు అన్ని చోట్లకు వెళ్ళి, తమకు అప్పగించిన బాధ్యతను పూర్తి చేస్తుంటారు.

ఒక నిజమైన విశ్వాసికి అల్లాహ్ తఆలా అప్పగించిన కార్యము అనగా అల్లాహ్ వైపు ఆహ్వానమును మేము కూడ పూర్తి చేయాలనే ఒక ఉత్తేజము ఏర్పరచవలసిన అవసరమున్నది. ఒక బాధ్యతతో, ఉత్సాహంతో ఈ కార్యక్రమములో పాల్గొనవలసి ఉన్నది. ప్రచార మార్గములను అన్వేషించు బాధ్యత అందరి కంటే ఎక్కువ మురబ్బీలపై గలదు. అనంతరం జమాఅత్ సభ్యులకు తెలిపి, వారిని తమకు తోడుగా తీసుకెళ్ళగలరు. జాతీయ స్థాయి ప్రచార కార్యదర్శి ప్రచార విషయంలో చాలా ఆందోళనను వ్యక్తపర్చుచున్నారు. వారు కూలం కుశముగా నాకు ఎలాంటి లేఖ వ్రాయలేదు. కాని వారికి ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదురవుచున్నట్లుగా, జమాఅత్ సభ్యులు సహకరించడం లేనట్లుగా నాకు అర్థమైనది. ఒకవేళ ప్రచార కార్యదర్శులకు, మురబ్బీలకు, జమాఅత్ సభ్యులకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుచున్నచో అమీర్ జమాఅత్ పరిష్కరించవలెను. ఇది అమీర్ జమాఅత్‌ల కర్తవ్యము. జమాఅత్ సభ్యులు కూడ పూర్తిగా సహకరించవలెను. నాకు వ్రాయగలరు. గతంలో కూడ కేంద్రీయ సంస్థయే ప్రచార ఖర్చులను భరించినది. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశము కూడ ఇదియే. ప్రచార కార్యదర్శి, మురబ్బీలు, జమాఅత్ సభ్యులకు అన్ని విధాలా సహకరించవలెను. ఇస్లాం కోల్పోయిన వైభవమును మనము ఈ పద్ధతి ద్వారనే మరల తీసుకొని రాగలము.నేటి కాలపు పరిస్థితులను ఉదాహరిస్తూ, ప్రస్థుత ఇస్లాం స్థితిగతులను వివరిస్తూ హృదయ విధారముతో ఇట్లనిరి. ఇస్లాం వైభవము, ఘనతను ప్రపంచములో మరల స్థిరపర్చాలని అల్లాహ్ తాలా నిచ్చయించెను. ఇస్లాం వ్యతిరేకుల కుట్రలను అల్లాహ్ తాలా నాశనం చేయాలని నిర్ణయించెను. అందుకోసమే అల్లాహ్ తాలా వీరిని అవతరింపజేసి, ఒక నూతన పరంపరను ఏర్పాటు చేయాలని చూసెను. అందుకే అల్లాహ్ తాలా నేడు ఈ పరంపర యొక్క గొప్పతనంను చాటు చున్నాడు. ఒకచోట హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“ఈ కాలమెంతో శుభకరమైనది. ఎందుకనగా ఈ అంధకార కాలములో అల్లాహ్ తఆలా కరుణించి ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును ప్రత్యక్షపరచుటకు సంకల్పించెను. తెరచాటు నుండి ఇస్లాంకు సహకరించుటకు తగు ఏర్పాట్లు చేసెను. అందుకు ఒక పరంపరను స్థాపించెను. ఈ కాలము కంటే ఎక్కువ అంధకారము, ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానించడం, పవిత్ర ఖుర్‌ఆన్‌ను కించపరచడం ఎప్పుడైనా జరిగిందా? అని ఇస్లాం కొరకు ఒక వ్యాకులత కలిగివుండి దాని గౌరవము, ప్రాధాన్యత తమ హృదయములలో కలిగివున్న వ్యక్తులను నేను ప్రశ్నించదలచితిని. ముసల్మానుల దుస్థితిపై నాకు చాలా బాధ, కలత కలుగుతుంది. ఈ అవమానమును గుర్తించు విచక్షణ లక్షణము కూడ వారిలో లేదా? అని అనేక సందర్భాలలో నాకు బాధ కలుగుతుంటుంది. అని ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవము అల్లాహ్ తఆలాకు ఇష్టము లేదా? అతనెందుకు ఈ అంధకార కాలములో ఒక ఆకాశ సంస్థను స్థాపించడు? ఈ ఇస్లాం వ్యతిరేకుల నోరు మూయించుటకై ఎందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును, గౌరమును ప్రపంచములో వ్యాపింపజేయుట కూడ ఇష్టం లేదా?. వాస్తవానికి అల్లాహ్ తాలా అతని దేవదూతలు వారి (స) పై దురూద్‌లను పంపుచుండును. కావున ఈ అవమానకర సమయంలో ఇస్లాం వైభవమును ప్రదర్శించడం ఎంతో ముఖ్యమైనది. అందుకే దానిని అల్లాహ్ తాలా ఈ పరంపర ద్వారా స్థిరపర్చెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును, గౌరవమును తిరిగి స్థాపించుటకై, పవిత్ర ఖుర్‌ఆన్ సత్యతను ప్రపంచం ముందు చాటి చెప్పుటకై అతడే నన్ను అవతరింపజేసెను. నేడు ఈ పనులన్ని జరుగుచూనే ఉన్నవి. కన్నులు మూసుకున్న వారు దానిని చూడలేరు. వాస్తవానికి ఈ సంస్థ సూర్యుని వలె ప్రకాశించుచున్నది. దాని సంకేతములు, చిహ్నాముల సాక్షులను సమకూర్చినచో ప్రపంచములో ఏ చక్రవర్తి సైన్యము వాటికి సమానంగా నిలువదు. ఈ పరంపర యొక్క సత్యతకు నిదర్శనాలుగా ఉన్న వాటిని ఇక్కడ తెలియపర్చాలన్న అది అంత తేలికైన పనికాదు. ఎందుకంటే ఇస్లాంను పూర్తిగా అవమానించారు కావున, అల్లాహ్ తాలా

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

వారి అవమానమునకు భిన్నముగా ఇస్లాం వైభవమును ప్రదర్శించదలచెను.”

(మల్ఫూజాత్ సంపుటి5, పుట 13-14, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

ఈ వైభవమును అల్లాహ్ తఆలా ప్రదర్శించుచున్నాడు. ఇక్కడ కూడ ప్రెస్, ప్రజలకు దృష్టి కలుగుచున్నది. ప్రపంచములోని కొన్ని దేశములలో ఇది బాహాటంగా బహిర్గతమగుచున్నది. ఈ విషయములన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను బలపర్చుచున్నవి. నేను ముందుగా తెల్పినట్లు అల్లాహ్ తాలా తన కార్యములను తానే చక్కబెట్టుచున్నాడు. కాని మనము అందులో పాలుపంచుకోవలెను. అందులో పూర్తిస్థాయిలో పాల్గొనవలెను.

వయసు పెరగాలని ఆశించువారు ప్రచార కార్యక్రమములో నిమగ్నము కావలెనని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి.

“ మానవులందరు తమ జన్మ ఉద్దేశమును గూర్చి అవగాహనను కల్గి ఉండరు. కొందరు కేవలం జంతువుల వలే తిని త్రాగడనే జీవితమని భావిస్తుంటారు. ఇన్ని కిలోల మాంసం తినాలి, ఇలాంటి దుస్తువులు ధరించాలి, వంటి అంశాలకే ప్రాధాన్యతనిచ్చెదరు. అంతకు మించి మరే విషయమును వారు పట్టించుకోరు. ఇలాంటి వారు పట్టుబడినచో కేవలం ఒకే ప్రయత్నంలో తనువు చాలించెదరు. కాని ధార్మిక సేవలో నిమగ్నమైన వారు ఆయా కార్యమును లేదా సేవను పూర్తి చేసేంత వరకు కరుణించబడుదురు. ఒకవేళ మానవుడు తన ఆయుష్షును పెంచుకోదలచినచో వారు సాధ్యమైనంత వరకు ధార్మిక సేవలో వినమ్రతతో తమ జీవితమును గడపవలెను. అల్లాహ్ తాలాను మోసం చేయలేమనే విషయమును తప్పక గుర్తుంచుకోవాలి. అల్లాహ్ తాలాను మోసం చేయాలనుకునే వారు తమను తాము మోసం చేసుకుంటారు, చివరికి దాని ఫలితముగానే నాశనమైపోతారు. మానవుడు స్వచ్ఛతతో, విధేయతతో ఇస్లాం అభివృద్ధి కొరకు పాటుపడడం, ధార్మిక సేవలో నిమగ్నం కావడంను మించి ఆయుష్షును పెంచు మరేదైన ఉత్తమ చిట్కా ఉన్నదా?. నేడు ఈ చిట్కా ఎంతో సఫలీకృతమగుచున్నది. ఎందుకనగా నేడు ధర్మమునకు ఇటువంటి వినమ్రులు అవసరమున్నారు. ఈ విషయము లేనిచో ఆయువుకు ఎలాంటి నమ్మకము లేదు. వృథా అగును.”

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 329, 330. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ వైపు ఆహ్వానించు ప్రాముఖ్యతను గూర్చి తెల్పుచూ హజ్రత్ అలీనుద్దేశించి ఇట్లు హితోపదేశం చేసిరి. ఆ సువర్ణ హితోపదేశమే నేడు మనకు కూడ ఒక ప్రామాణికం ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇట్లు తెల్పిరి. అల్లాహ్ ప్రమాణముగా! నీ ద్వారా ఒక వ్యక్తి సన్మార్గము పొందుట నీకు గొప్ప ఎర్రటి రంగు గల ఒంటెలు లభించడం కంటే మేలైనది.

(సహి బుఖారి, కితాబుల్ జిహాద్, బాబ్ మన్ అఖ్తారుల్ ఘజ్వ బఅదల్ బినాఅ, హదీస్ 2924)

ఎర్రటి ఒంటే ఆ కాలంలో చాలా విలువైనది. ఎర్రటి ఒంటేను కల్గి ఉన్నవారు ధనవంతులలో లెక్కింపబడేవారు. అందుకే ఈ ప్రాపంచిక ఆస్తి పాస్తులు చాలా అల్పమైనవి. వీటికి ఎలాంటి విలువ లేదు. కనుక మీరు ప్రచారము చేసి ఇతరులు సన్మార్గము పొందుటకు కారకులగుమని హుజూర్ (స) హితోపదేశం చేసిరి.

కావున ఇక్కడికి వచ్చిన వారు ప్రపంచ సిరిసంపదలను ఆర్జించదలచినచో ఆర్జించుకొనుము. కాని కొంత సమయాన్ని ప్రచారం కోసం తప్పకుండా కేటాయించవలెను. నేను నెలకు ఒకటి రెండు రోజులు కేటాయించమని సూచించాను కాని ఇంతకు మించి కేటాయించుటకు ప్రయత్నించగలరు. ఫలితముగా ప్రపంచము కూడ లభిస్తుంది. అల్లాహ్ తాలా ప్రీతిపాత్రులకు కూడ అర్హులవుతారు. నేను ప్రారంభములో తెల్పినట్లుగా ప్రచారం చేసినచో ధార్మిక విజ్ఞానం కూడ వృద్ధి చెందును. మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ఎవరైన ఒకరు ఒకరిని సన్మార్గము వైపునకు, సత్కార్యము వైపునకు ఆహ్వానించినచో అతనికి ఎంతగా పుణ్యము లభించుననగా, ఒకరు సత్కార్యము చేసినంతగా పుణ్యము లభించును. అందులో ఎలాంటి తరుగుదల ఉండదు.

(సహి ముస్లిం, కితాబుల్ ఇల్మ్, బాబ్ మిన్ సున్న సున్నతుల్ హసనతు హదీస్ 6804)


నేను ప్రారంభములో పఠించిన సూక్తికి ఇది విశ్లేషణ. అల్లాహ్ వైపు పిలుచు, సత్కార్యములొనరించు వాని కంటే ఉత్తముడు ఎవరుండగలడు. ఆహ్వానించు వారికి కూడ పుణ్యము లభిస్తుంది, సత్కార్యము చేయువారికి కూడ పుణ్యము లభిస్తుంది. మార్గదర్శనం పొందువారికి కూడ పుణ్యము లభిస్తుంది. అల్లాహ్ వైపు ఆహ్వానించు వారికి ప్రాపంచిక బహుమానం కూడ లభించినది, పైగా వారి ఆయుష్షు కూడ వృద్ధి చెందినది. ఒక సత్కార్యము చేసిన ఫలితము కూడ లభించినది. కావున అల్లాహ్ తఆలా వరములకు వారసులగుటకు మనము ప్రచారము చేసి ప్రపంచవాసుల మార్గదర్శనమునకు సమయము కేటాయించవలెను.

ఇస్లాం సేవ వైపు మన దృష్టి కలిగించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“ ఇప్పుడు సమయము చాలా తక్కువగా ఉన్నది. నేను మీకు పదే పదే హితోపదేశం చేస్తున్నాను. ఇంకా 18 లేదా 19 సంవత్సరముల వయసేనని ఏ యువకుడు నమ్ముకొని వుండకూడదు. ఆరోగ్యవంతుడు తన ఆరోగ్యమును నమ్ముకొని గర్వపడకూడదు. మంచి స్థితి కలిగిన వ్యక్తి తన ఆడంబరమును నమ్ముకొని వుండకూడదు. ఈ కాలము విప్లవాత్మకమైనది. ఇది చివరి కాలము. సత్యవంతున్ని, అసత్యున్ని అల్లాహ్ తఆలా పరీక్షించదలచెను. ఇది సత్యము, విశ్వసనీయత చూపించవలసిన కాలము. చివరి అవకాశము ఇవ్వబడెను. ఈ అవకాశము తిరిగి చేతికి రాదు. ప్రవక్తలందరి భవిష్యవాణులన్ని వచ్చి ఇక్కడే ముగిసిపోతున్నాయి. అందుకే స్వచ్ఛత, వినమ్రతను చూపించుటకు మానవునికి చివరి అవకాశమును ఇవ్వడం జరిగింది. ఈ అవకాశము తరువాత మరే అవకాశము లభించదు. ఈ అవకాశమును కోల్పోయిన వ్యక్తిని మించిన దురదృష్టవంతుడు మరొకడు లేదు.” ఇంకా ఇట్లనిరి. “ కేవలం నోటి మాటలతో బైఅత్ ప్రకటించడం నిష్ప్రయోజనమే అగును. మిమ్ములను సత్యవంతులుగా చేయుటకు ప్రయత్నించుము, అల్లాహ్ తఆలాతో దుఆలు చేయుము. ఇందులో ఎలాంటి అలసత్వమును ప్రదర్శించకుము. ఎల్లప్పుడు చురుకుగా ఉండుము. నేను అందించిన బోధనలను ఆచరించుటకు కృషి చేయుము. నేను చూపిన మార్గములో నడుచుటకు ప్రయత్నించుము.”

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 263-264, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

నేను గత జుమా ప్రసంగములో కూడ తెల్పినాను. కిస్తియే నూహ్‌ను ఆధారం చేసుకొని తెల్పినాను. కష్తి నూహ్ (నూహ్ ఓడ) లో గల 'మా



ఉపదేశము'ను ప్రతి అహ్మది తప్పక పఠించడమే కాక కష్తి నూహ్ మొత్తము పుస్తకాన్ని పఠించాలని చెప్పివుంటిని.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 408)

మనకు దావతే ఇలల్లాహ్ చేయు అవకాశం లభించాలన్నా, మనకు సత్కార్యములు చేయు అవకాశములు లభించాలన్నా అందుకు మా ఉపదేశము లలో పేర్కొనిన బోధనలు మార్గదర్శనం చేయును. ఈ బోధనలే మనలను అత్యుత్తమ విశ్వాసులుగా తీర్చిదిద్దును.

సత్కర్మల గురించి సూచించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకా ఇట్లనిరి.

" ప్రజలు లా ఇలాహ ఇల్లల్లాహ్ ను ప్రకటించడంను మనము సాధారణంగా చూస్తుంటాము. నోటితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అంగీకరిస్తారు. ఉపవాసములు కూడ వుంటారు. కాని ఆధ్యాత్మికత బొత్తిగా లేదన్నది వాస్తవము. మరోవైపు వారు సత్కార్యములకు పూర్తి భిన్నముగా నడుచుకోవడంను చూసినచో వారు సత్కార్యములను సత్కార్యములుగా కాకుండా కేవలం ఒక ఆచారం, ఒక అలవాటు ప్రకారముగానే చేస్తుంటారని తెలుస్తుంది. ఎందుకనగా వారిలో స్వచ్ఛత, ఆధ్యాత్మికతల జ్యోతిలేదు. లేనిచో ఏ కారణం చేత వారి సత్కార్యముల శుభములు, తేజస్సులు వారి వెంటలేవు. అందుకే గుర్తుంచుకొనుము. సహృదయము, ఆధ్యాత్మికతతో ఈ కర్మలు వెలువడనంత వరకు ఎలాంటి ప్రయోజనము కలుగదు. ఈ కర్మలు పనికి రావు. ఎలాంటి కల్మషం లేకుండా చేయు సత్కార్యములే సత్కార్యము లనబడును. సంస్కరణకు మూలం అలజడి. అలజడులతో పూర్తిగా దూరమున్నవారే సత్యవంతులు అనబడుదురు. ఎవరి ప్రార్థనలలో అశాంతి వున్నదో, మానసిక ఉద్దేశములు దాగివున్నవో వారి నమాజులు అల్లాహ్ తఆలా కొరకు కానే కావు. అవి భూమి నుండి ఒక అంగుళము కూడ పైకి వెళ్ళలేవు. ఎందుకనగా వాటిలో స్వచ్ఛతతో కూడిన స్ఫూర్తిలేదు. పైగా అవి ఆధ్యాత్మిక రహితమైనవి."

( మల్ఫూజాత్ సంపుటి 6, పుట 237. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

సత్కర్మల యదార్థమును ప్రస్తావించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా ఆత్మ, ఆధ్యాత్మికతను చూడునని గుర్తుంచుకొనుము. అతడు బాహ్య కర్మలను చూడడు. అతడు వాటి వాస్తవికత, అంతర స్థితిని చూడును. వారి కర్మల లోతులో స్వార్థము, మానసికత గలదా లేదా అల్లాహ్ తఆలా నిజమైన విధేయత, వినమ్రత గలదా అని అల్లాహ్ తఆలా చూడును. కాని మానవుడు కొన్ని సందర్భాలలో బాహ్యాచరణలను చూసి మోసపోవును. ఒకరి చేతిలో జపమాలను చూసినచో లేదా అతడు తహజ్జుద్ లేదా ఇష్రాక్ నమాజ్‌ను సల్పుటను చూసినచో, ఇతరులకు మంచి విషయములు నేర్పుచున్నచో వారిని చూసి పుణ్యాత్ములని భ్రమపడేదరు. కాని అల్లాహ్ తఆలాకు పొట్టు ఇష్టము లేదు. ఈ పొట్టు, ఈ చీలికలు అల్లాహ్ తాలాకు ఏ మాత్రం ఇష్టము లేవు, స్వచ్ఛత, విధేయత లేనంత వరకు అతడు తృప్తి చెందడు. వినమ్రరహితుడు కుక్కతో సమానం. నేలపై పడి చచ్చిన మృతజీవులను తినువారు కూడ చూడడానికి చక్కగా కనిపించెదరు. కాని వారి కర్మలు నీచముగా ఉండును. వారిలో తెరచాటు చెడునడవడికలు కనిపించును. నమాజ్‌లు కల్పితముతో నిండి యున్నచో అట్టి నమాజ్‌లతో ఏం ప్రయోజనం చేకూరును."

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 239-240, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

కావున దర్శన నిమిత్తం చేసిన కర్మలు మానవునికి ఉపయోగపడవు. అనుక్షణం దైవభీతి, అతని ప్రీతి దృష్టియందుండని కర్మలకు ఎలాంటి పుణ్యము దక్కదు. వారు ఎంతగా ప్రయత్నించినను ఇటువంటి ప్రచారము కూడ ఎలాంటి ఫలితములు సాధించదు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ఈ విషయాల వైపు కూడ ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి.

సత్కర్మలను అధికంగా చేయాలని తెలుపుచు వారిట్లనిరి.

" విశ్వాసమును కొనసాగించదలచిన వ్యక్తి సత్కర్మలలో అభివృద్ధి సాధించవలెను. ఇవి ఆధ్యాత్మిక అంశములు. కర్మల ప్రభావము విశ్వాసములపై పడును. చెడునడవడిక నడుచువారిని అధ్యాయణం చేసినచో చివరికి తెలియు విషయమేమనగా వారికి అల్లాహ్‌పై ఎలాంటి నమ్మకం ఉండదు. అందుకే పవిత్ర హదీసులో ఇట్లు గలదు. దొంగ దొంగతనమునకు పాల్పడుచున్నప్పుడు అతడు విశ్వాసిగా వుండడు. వ్యభిచారి వ్యభిచారమునకు పాల్పడుచున్నప్పుడు అతడు విశ్వాసిగా వుండడు. అతని దుష్కర్మలు అతని నిజమైన, సరియైన విశ్వాసముపై ప్రభావము చూపి వాటిని వృథా చేయును. మన జమాఅత్ సభ్యులు అధికముగా సత్కర్మలు చేయవలెను. ఒకవేళ వారి పరిస్థితి కూడ ఇతరుల వలే ఉన్నచో మరి వారికి ఎలా ప్రాధాన్యత లభించును?. అల్లాహ్ తాలాకు ఇటువంటి వారిని రక్షించివలసిన, సంరక్షించవలసిన అవసరమేమున్నది?. దైవభీతి, పవిత్రత, నిజమైన విధేయతతో అతన్ని సంతోషపెట్టినప్పుడే అల్లాహ్ తఆలా కరుణించును. అతనికి ఎవరితో ఎలాంటి అనుబంధము లేదను విషయమును గుర్తుంచుకొనుము. కేవలం మాటలతో, వాగ్దానాలతో ఎలాంటి కార్యము పూర్తి కాజాలదు. స్వచ్ఛమైన విధేయత ఒక మృత్యువు వంటిది. విధేయత చూపని వారు అల్లాహ్‌తాలాతో జూదమడుచున్నారని అర్థం. అనగా తనకు ప్రయోజనం కల్గినచో సంతోషమును ప్రదర్శించును, తనకు ప్రయోజనం కలుగనిచో అసంతృప్తిని ప్రదర్శించును. ఒక విశ్వాసి ఎన్నడు ఇలా ప్రవర్తించకూడదు. ఒక్కసారి ఆలోచించి చూడుము. ఒకవేళ అల్లాహ్ తాలా అన్ని రంగాలలో విజయమును చేకూర్చుతూ వచ్చినచో , ఏ రంగములో అపజయము కల్గించనిచో ప్రపంచమంత ఒకే దైవాన్ని ఆరాదించేవారు కాకపోవుదురా?. అప్పుడు ప్రత్యేకత అనేది ఎలా లభించును?. అందుకే ఆపదలో విశ్వసనీయత, సత్యతపై నిలిచిన వారితోనే అల్లాహ్ తఆలా సంతోషించును."

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 366- 367, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

సంపూర్ణ విధేయతతో సత్కర్మలు చేసినప్పుడే అవి సత్మకర్మలనబడును. అల్లాహ్ తఆలా ప్రీతి పొందుటకే సత్కర్మలు చేయవలెను. తమ కోరికల గోడలను పూర్తిగా పడవేసినప్పుడే, ప్రతి కర్మలో అల్లాహ్ తఆలా ప్రీతి ఉద్దేశమైనప్పుడే, అల్లాహ్ ఆదేశములను పూర్తిగా పాటించినప్పుడే నిజమైన విధేయత అనబడును. లాభమున్న చోట విధేయత వహించి, విధేయతను ప్రకటించి ఇష్టము లేని చోట ఫిర్యాదులు చేయడం సరికాదు. వ్యవస్థ గురించి అనవసర ఫిర్యాదులు చేయడంతో అతడు మొదట వ్యవస్థ నుండి దూరమగును, అనంతరం ధర్మము నుండి కూడ దూరమగును. మరల ఆ వ్యక్తి ఖిలాఫత్ నుండి దూరమగును, అల్లాహ్ తఆలా నుండి కూడ దూరమగును. కొందరి అంతమును మేము ఇలాగే చూచినాము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

" ఇస్తిగ్ఫార్ (క్షమాపణ యాచించుట), పశ్చత్తాపము, ధార్మిక విద్యల అవగాహన, అల్లాహ్ తఆలా వైభవమును దృష్టియందుంచుకొనుట, ఐదు పూటలు నమాజ్ చేయుటయే మన విజయ ఆయుధములు. దుఆ ఆమోదమునకు నమాజ్ మూలము. నమాజ్ చదివినప్పుడు అందులో దుఆ చేయగలరు, నిర్లక్ష్యము వహించకుము. దైవ హక్కులకు చెందినను లేదా ప్రజల హక్కులకు చెందినను ప్రతి పాపము నుండి దూరముండుము."

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 303, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశ ప్రచారము, విజయములో అల్లాహ్ తఆలా మనందరిని భాగస్వాములుగా చేయునుగాక! పశ్చత్తాపము, ఇస్తిగ్ఫార్ చేయుచు, దుఆలు చేయుచు మనము ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించవలెను. దైవ హక్కులు, ప్రజా హక్కులను చెల్లించువారమగుదుము గాక! ఈ హక్కులే సత్కర్మలను ఆచరించుటకు సూచించు చుండును. అల్లాహ్ తఆలా వాగ్దానముల మేరకు ఇస్లాం విజయ రోజులను కూడ చూచువారమగుదుము గాక! ఇన్ షా అల్లాహ్. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్)

**(03.7.2015 నాటి హుజూర్ గారి జుమా ప్రసంగం రంజాన్‌ను గూర్చి) – (2 భాగం)**

న్యాయాన్ని నెరవేర్చడం, అన్యాయాన్ని నివారించే వ్యాసం అంతులేనిది. అంతేగాకా వీటి ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను ఒక విశ్వాసి అర్థం చేసుకుంటాడని భావించుకోవచ్చును. ఆ విషయాన్ని అర్థం చేసుకొనుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఉపదేశం మనకు సహకరించును. వారు (స.అ.సం) ఇలా తెల్పిరి: మూడు విషయాలలో ఒక ముసల్మాను హృదయం అన్యాయమునకు పాల్పడదు, అవి 1) దేవుని కార్యములో స్వచ్ఛత, 2) ముసల్మానులందిరి క్షేమమును కోరుట, 3) సమాజంతో కలసి మెలసి ఉండుట.

(సునన్ అద్దారమిల్ ముఖద్దమా బాబ్ ఇక్తదా బిల్ ఉలమా హదీస్ నం: 236, ప్రచురణ బేయిరూత్ ,లిబ్నాన్2000)

ఇందులో అల్లాహ్ తాలా యెక్క హక్కు గలదు, అతని దాసుల హక్కు మరియు సమాజం పట్ల విధేయత చూపించే హక్కు కూడ గలదు. ఈ మూడు విషయాలు కూడ ఇందులో గలవు. కేవలం అల్లాహ్ ఆరాధనలు చేయడమే గాక అతని ధర్మస్థాపన మరియు స్థిరత్వమునకై మనకు అప్పగించిన బాధ్యతల నన్నింటిని నెరవేర్చుట కూడ అల్లాహ్ తాలా హక్కును చెల్లించుటయే. మరియు పదవి దారులకు అప్పగించిన బాధ్యతలను ప్రతి వ్యక్తి, ప్రతి సేవకుడు ధైవభీతిని తలచుకొని మనకు అప్పగించిన బాధ్యతలను మనము ఎంతవరకు నెరవేర్చామని పరిశీలించుకొన్నచో మనము మన వృత్తికి ఎంతవరకు న్యాయము చేకూర్చుతున్నామో మనకు స్వయంగా తెలిసిపోతుంది. అయినప్పటికి అల్లాహ్ యెక్క ప్రవక్త మరల ఇలా తెల్పిరి: నీ సోదరుల హక్కులను నెరవేర్చనిచో అది కూడ అన్యాయముగానే పరిగణించబడును. మీ హస్తముల ద్వారా, మీ వాక్కుల ద్వారా ఇతరులకు ఏదైన బాధ కల్గినచో మీరు ఒక ముసల్మానులై కూడ తమ బాధ్యతలను నెరవేర్చని వారగుదురు. అలా బాధ్యతను నెరవేర్చకుండ మీరు అన్యాయము చేసిన వారిలో లెక్కించబడుదురు. ( సునన్ అత్తిర్మిజ్ కితాబుల్ బిర్రు వ స్వలాత్, బాబ్ మా జాఆ ఫి షఫ్‌కతుల్ ముస్లిం హదీస్ 1927) అంతేగాకా తన హస్తములతో, తమ నాలుకతో ఇతరులకు ఎలాంటి బాధ కలుగకుండ జాగ్రత పడుట ఒక ముస్లింకు అనివార్యమని మరో కథనములో కూడ గలదు.

(సునన్ అత్తిర్మిజ్ కితాబుల్ ఈమాన్ బాబ్ మా జాఆ ఫి ఇన్నల్ ముస్లిమ మన్ సలమల్ ముస్లిమూన్ మిన్ లిసాని, వ యదైహి హదీస్ నం 2627)

ప్రతి మానవుని హక్కులు చెల్లించుట ఒక ముస్లిం కర్తవ్యము. ఈ హక్కును చెల్లించకపోవడంతో అతడు అన్యాయుడగును.

అనంతరం ప్రతి అహ్మది జమాఅత్ వ్యవస్థను పాటించుట తప్పనిసరి. తమ బైఅత్ ప్రతిజ్ఞను పాటించుట కూడ అనివార్యము. తమ సర్వ శక్తులతో దానిని నిర్వర్తించుట తప్పనసరి. తాను జమాఅత్ వ్యవస్థకు కట్టుబడి యుంటానని జమాఅత్ ప్రతి సభ్యుడు సమావేశములలో ప్రతిజ్ఞ చేయును. ఈ ప్రతిజ్ఞ కూడ ఒక న్యాసము, దానిని నిర్వర్తించుట కూడ అనివార్యము. ఖిలాఫత్‌తో సంబంధము ఏర్పరచుకొని యుండును, విధేయత వహించునని కూడ ప్రతిజ్ఞ చేయుదురు.

న్యాసములను నిర్వర్తించుటలో గుర్తుంచుకోవలసిన మరో విషయమేమనగా సంసార జీవితములో కూడ అమ్మాయి, అబ్బాయి వివాహ బంధములో ఒక్కటైనప్పుడు వారు కూడ ఒకరు మరొకరి కొరకు కొన్ని హక్కులు కలిగియుందురు, ఈ హక్కులను చెల్లించుట కూడ ఒక న్యాసము. అందులో భర్త నెరవేర్చవలసిన కొన్ని న్యాసములు గలవు. ఉదా॥ శ్రీమతి యెక్క మెహర్‌ను చెల్లించుట, ఎప్పుడైన గొడవపడి విడిపోవదల్చినచో హక్కు మెహర్ చెల్లించకూడదనే ఆలోచనలు కల్గినవారి వ్యవహారములు అనేకంగా వస్తుంటాయి. ఈ విషయములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఏమని ఉపదేశించి నారనగా ఒక వ్యక్తి ఒక స్త్రీతో వివాహము చేసుకొనుటకు మెహర్ (కన్యాశుల్కము) నిశ్చయించి, చెల్లించనని మనసులో సంకల్పించినచో అతడు వ్యభిచారి అగును. తాను చెల్లించననే ఉద్ధేశముతో ఒకరితో రుణము తీసుకొనువాడు దొంగ అగును.

( కన్‌జూలుల్ ఆమాల్ సంపుటి8, భాగము 16, పుట 137, కితాబ్ నిఖా అల్ ఫసులుస్సాలిస్ ఫి సదకి హదీస్ 44719, ప్రచురణ బేయిరూత్ 2004)

న్యాసపు ప్రమాణమును మనం ఏ స్థాయికి చేర్చవలెనని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఆశించిరో ఒక సారి ఆలోచించండి. మరల వారిట్లు గట్టిగా ఆదేశించిరి. ఒక ముస్లిం సోదరుడు అభిప్రాయము కోరినచో అతనికి సదుద్ధేశముతో అభిప్రాయము ఇవ్వనివాడు అన్యాయము చేసినవాడగును.

( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి3, పుట 244, ఉల్లేఖులు అబిహురైరత, హదీస్ నం8249, ప్రచురణ బేయిరూత్ 1998)

అనగా అన్ని విషయములను దృష్టిలో యుంచుకొని అభిప్రాయము తెలుపనిచో ఇది అన్యాయమగును.

కాని కొందరు వారిపై నమ్మకంను ఏర్పర్చుకొని వారి వద్దకు ఏదైన సలహా తీసుకొనుటకు వచ్చినచో వారు వారికి సరైన సలహాను ఇవ్వరు. వాస్తవానికి ఏదేని విషయము గూర్చి సరైన అవగాహన లేనిచో మన్నించమని తెల్పుచు, మరెవరికైన దాని అవగాహన ఉన్నదని తెలచినచో వారి వద్దకు వెళ్ళమని తెల్పవలెయును, అతనిని గూర్చిన సమాచారం ఇవ్వవలెను. దీనినే సరైన న్యాయము చేకూర్చడం అంటారు.

కొందరు న్యాయవాదులు వద్దకు ఎవరైన సలహా కొరకు వెళ్ళినచో వారు వారి ఫీజు మెత్తంను తీసుకున్నా కూడ వారి సమస్యను పూర్తి శ్రద్ధతో వినకుండానే తప్పుడు సలహాలను ఇవ్వడాన్ని మనము చూస్తూనే ఉంటాము. ఇలాంటి వారు అన్యాయము చేయువారి పరిధిలో చేరుతారు. అదే విధముగా ఇతర వ్యవహారాలలో కూడ ఇలానే చేస్తుంటారు. కావున ఒక వ్యక్తి మన వద్దకు ఏంతో నమ్మకంతో వచ్చినప్పుడు అతనికి సరైన సలహాను ఇవ్వవలెను. అలాకానిచో వారు అల్లాహ్ తాలా తీర్మానం ప్రకారం వారందరు అన్యాయులుగానే గుర్తించబడుదురని అలా మోసం చేయువారందరు గుర్తుంచుకోవలెను. అందుకే ఈ విషయములలో చాలా జాగ్రత్తలు తీసుకొనవలెయును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం న్యాసము చెల్లించుట, అన్యాయము నుండి దూరముండుట గురించి ఏ ప్రమాణమును మనలో చూడదలచిరో వారొక చోట ఇట్లు ఉపదేశించిరి. అన్యాయము, లంచము, ప్రతి అసమంజస కార్యము నుండి పశ్చత్తాపము పడని వ్యక్తి నా జమాఅత్‌లోని వ్యక్తి కాదు. ప్రతి భార్య తన భర్త, ప్రతి భర్త తన భార్యతో అన్యాయముగా వ్యవహరించువారు నా జమాఅత్‌లోని వారు కాదు. (కిస్తీయే నూహ్ రుహాని ఖజాయిన్ , సంపుటి19, పుట 18–19)

మరల ఇలా తెల్పిరి: “అల్లాహ్ తాలాను ఒంటరి అని నమ్మడంతో పాటు దేవుని ప్రాణుల పట్ల అన్యాయముగా వ్యవహరించకపోవడం తప్పనిసరి. తన సోదరుని హక్కును చెల్లించని వ్యక్తి అన్యాయముగా వ్యవహరించు వ్యక్తి లాఇలాహ ఇల్లల్లాహ్ ను విశ్వసించని వాడనబడడు.

( మల్ఫూజాత్ సంపుటి9, పుట106, అంచున వ్రాసినది, ఎడిషన్ 1985 ప్రచురణ లండన్)

మరల వారు ఇలా తెల్పిరి: పవిత్ర ఖురాన్‌లో అల్లాహ్ తాలా నిష్టాపరతను దుస్తులతో నామకరణం చేసెను. **లిబాసుత్తఖ్వా** అను పదము పవిత్ర ఖురాన్ పదము. ఇందులో గల సంజ్ఞ ఏమనగా ఆధ్యాత్మిక అందము

నిష్ఠాపరతతోనే కలుగును. నిష్ఠాపరత ఏమనగా మానవుడు న్యాసములన్నింటిని, విశ్వాస ప్రతిజ్ఞలన్నింటిని, ఇంకా ప్రజల న్యాసములు, హక్కులలో శక్తిమేర న్యాయముగా వ్యవహరించవలెను. అనగా వాటిలోని చిన్న చిన్న విషయములను కూడ సాధ్యమైనంత వరకు పాటించవలెను.

(అనుబంధము బరాహీనే అహ్మదియ్య, భాగము5, సంపుటి 21, పుట: 210)

న్యాసపు సూక్ష్మాతి సూక్ష్మ విషయములను అన్వేషించి వాటిని ఆచరించుటయే మనలను న్యాసము చెల్లించువారిగా చేయును. ఇందుకు మనము కృషి చేయవలెను. మనపై నున్న హక్కులన్నియు న్యాసములు. మనపై నున్న కర్తవ్యములన్నియు కూడ న్యాసములు. మనము అల్లాహ్ తాలా శుభములకు వారసులు కాదలచినచో వీటిని చెల్లించుట అనివార్యము.

అదే విధముగా సమాజంను మిక్కిలి అందముగా, సుందరముగా తీర్చిదిద్దే అల్లాహ్ తాలా యొక్క మరో ఆదేశమును నేను నేడు మీముందు ప్రస్తవించనున్నాను. అల్లాహ్ తాలా పవిత్రలో ఈవిధముగా తెల్పుచున్నాడు

"అల్లజీన యున్ఫికూన ఫి స్సర్రాయి వజ్జర్రాయి వల్ కాఝిమీనల్ ఘైజ వల్ ఆఫినా అనిన్నాసి వల్లాహ్ యుహిబ్బుల్ ముహ్సినీన్" ( ఆలే ఇమ్రాన్:135)

అనగా సంపదలు ఉన్నను, దారిద్రమున్నను అల్లాహ్ మార్గమున ధనమును వినియోగించువారును, తమ కోపమును నిగ్రహించు కొనువారును, ఇతరులను క్షమించువారును, సత్కార్యములు చేయువారిని అల్లాహ్ ప్రేమించును.

హక్కుల నిర్వాహన ప్రతి ముస్లిం యొక్క విధి అని నేను ముందే తెల్పినాను. ఈ సూక్తిలో అల్లాహ్ తాలా హక్కుల నిర్వాహనకు గల ప్రమాణాలు ఏమిటని ? మనకు తెలియజేయడం జరిగినది. అంతే గాకా సమాజం యొక్క అంధము హక్కులను నెరవేర్చడంతో పాటు త్యాగాలు చేయడం ద్వారా కల్గుతుందని హితబోధ చేయడం జరిగినది. కేవలం హక్కులను చెల్లించడంతో సరిపోదు. అప్పుడప్పుడు ఆ హక్కులను చెల్లించుటకు కొన్ని త్యాగాలు కూడ చేయవలసి ఉంటుంది. ఏ సమాజంలోనైతే ప్రతి ఒక్క మానవుడు పరస్పరం హక్కులను నెరవేర్చడమే గాకా త్యాగాలు చేస్తూ ఆ హక్కులను నెరవేర్చుచున్నచో ఆ సమాజం వాస్తవంగా అల్లాహ్ తాలా నిర్దేశించిన ప్రమాణాలను చేరుకుటుంది. దానినే మనము స్వర్గంను తలపించు సమాజం అంటాము. దాని దృష్యం మనకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచర వర్గంలో కనిపిస్తుంది. దానిని గూర్చియే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పెను: " వ యూసిరూన అలా అన్ఫుసిహిం వలౌ కానా బిహిం ఖసాసతున్" ( అల్ హషర్:10) అనగా వారు పేదవారైనప్పటికి ఇతరులకు తమపై ప్రాముఖ్యతను ఇచ్చురు. ఎప్పుడైతే ఇలాంటి ఆలోచనలు, ఇలాంటి ఆచరణలు తలపెట్టదమో అప్పుడే మనలో త్యాగపు ధ్యేయం జనించును. తన మనస్సు కోరికలను కూడ అదుపులో ఉంచుకోగలడు. ఇతరుల శ్రేయస్సు కోరుకొనును. ఉపకారవంతమైన నడవడికను అవలంబించును. ఈ నడవడిక యొక్క ఉన్నత స్థాయి ఘనతకు ఉదాహరణ మనకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలో మనకు కనిపించును. తమరు (స.అ.సం) తమ కూతురిని వధించిన వానిని కూడ క్షమించివేసిరి.

(సిరతుల్ హల్ బియాత్ భాగం 3, అధ్యాయము (స.అ.సం) యుద్ధఘట్టం, పుట 131-132, ప్రచరణ బేయిరూత్ 2002)

మరల వారు (స.అ.సం) తమ అనుచరులకు కోపమును తగ్గించుకొని ఉన్నతమైన లక్షణాలను చూపించవలెయునని బోధనలు మరియు ఉపదేశములు ఇచ్చిన విధానమును గూర్చి ఒక ప్రత్యేకమైన ఉల్లేఖనం గలదు. ఒక వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమక్షంలో హజ్రత్ అబూబకర్ రజి యల్లాహు తాలా అనుహు ను దుర్భషలాడుచుండెను. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా నిశబ్దంగా ఉండిరి. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ముసి ముసి నవ్వులు నవ్వుతు ఆ వ్యక్తి మాటలను వినుచుండెను. కొద్ది సేపటికి ఆ వ్యక్తి దౌర్జన్యం హద్దులు మీరడంతో హజ్రత్ అబూబకర్ రజిమల్లాహ్ తాలా కూడ అతనికి సమాధానంగా కొన్ని కఠినమైన పదాలు వాడడం జరిగినది. ఆ చర్య వలన ఆం హజ్రత్ సల్లల్లాహుల అలైహి వసల్లం గారి ముఖంలో అయిష్టత ఏర్పడినది. వారు (స.అ.సం) అచటి నుండి వెళ్ళిపోయిరి. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో ఉపస్థితులై ఆ వ్యక్తి మీ సమక్షంలో నన్ను దుర్భషలాడు చున్నప్పుడు మీరు అచటే కూర్చోనియున్నారు. కాని నేను అతని మాటలకు సమాధనంగా కొన్ని పధాలు ఉపయోగించడంతో మీరు కోపము చెందుచు అచటి నుండి విచ్చెసిరి అని విన్నవించుకోగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా సమాధనం ఇచ్చిరి. అతను దుర్భషలాడు తున్నప్పుడు నీవు నిశబ్దంగా ఉన్నప్పుడు అల్లాహ్ తాలా యొక్క దేవదూత నీవైపు నుండి సమాధానం ఇచ్చుచుండెను, కాని ఎప్పుడైతే నీవు సమాధానం ఇవ్వడం ప్రారంభించితివో అప్పుడు ఆ దేవదూత అచటి నుండి వెళ్ళిపోయను. అచటకు షైతాన్ వచ్చెను. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి3, పుట: 543-547 , ఉల్లేఖులు అబిహురైరత హదీస్ నం 9622, ప్రచురణ బేయిరూత్1998) ఆ సంఘటన తదుపరి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అచట ఉండుట శ్రేయస్కరం కాదనునది బహిర్గతమవు చున్నది.

ఈ విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు అనుచరులకు క్రమశిక్షణ నేర్పించిరి. వారి న్యాయమైన కోపాన్ని కూడ దయాగుణంగా మార్చివేసిరి. అంతేగాకుండా వారికి ఉపకారవంతమైన నడవడికను అలవర్చిరి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నడవడికను గూర్చి హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అనుహ్ ఈ విధముగా తెల్పిరి: హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఏనాడు కూడ తమ వ్యక్తిగతం వలన తమపై జరగిన దౌర్జన్యాలకు ప్రతీకారం తీర్చుకోలేదు. ( సహీ బుఖారి కితాబుల్ మనాఖిబ్ బాబ్ సిఫతు న్నబి (స.అ.సం) హదీస్ నం 3560)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు: "దేవుని ప్రియమైనవారిని చాలా దారుణంగా దుర్భాషలాడేవారు, చాలా దారుణంగా హింసించ సాగారు, అయిన కూడ చివరికి వారికి ఆరిజ్ అనిల్ జాహీలిన్( అల్ ఆరాఫ్: 200) అనే భిరుదుయే లభించినది. స్వయంగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారిని కూడ హింసించిరి, దుర్భాషలాడిరి, హేళనచేసిరి, కాని ఆ సద్గుణాల అస్థిత్వం అందుకు ప్రతి చర్యగా ఏమి చేసెను? వారి కోసం దు:ఆ చేసెను, ఎందుకనగా మూర్ఖులతో దూరం ఉన్నచో నీ గౌరవాన్ని, మరియు నీ ప్రాణాలను కాపాడుతానని, తిరుగుబోతులెవరు నీ పై దాడి చేయకుండ రక్షించుతానని అల్లాహ్ తాలా వాగ్దానం చేసినాడు. చివరికి అదే జరిగినది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వ్యతిరేకులెవరు వారిలో ఎలాంటి లోపాన్ని చూపించలేక పోయారు. చివరికి వ్యతిరేకులే స్వయంగా హీనించబడి హుజూర్ గారి పాధాల వద్ద చేరిరి,లేదా హుజూర్ గారి కళ్ళ ఎదుటయే మరణించిరి. (మల్ఫూజాత్ సంపుటి1,పుట103)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుల నడవడికను గూర్చిన ఒక ఉదా॥ ను మీకు తెల్పుదును. డా॥ మార్టిన్ క్లర్క్ మరణపు కేసులో మౌల్వి ముహమ్మద్ హుస్సేను బటాల్వి క్రైస్తవుల తరపున సాక్ష్యం చెప్పుటకు కోర్టుకు వచ్చెను. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి న్యాయవాది మౌల్వి ఫజల్ దీన్ గారు

అహ్మదీయేతరులు అయినప్పటికి మంచి స్వభావం గలవారు. వారు మౌల్వి ముహ్మద్ హుస్సేను బటాల్వి గారి సాక్ష్యమును బలహీన పర్చుటకు కోర్టులో హేళనప్రదమైన అతని వంశంపారంపర్య విషయాలను ప్రశ్నించసాగిరి. దాంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వకీల్ గారిని వెంటనే అడ్డుకొనుచు నేను మౌల్వి గారిని ఇలాంటి ప్రశ్నలు అడుగుటకు ఏమాత్రం అనుమతినివ్వను అని హుజూర్ గారు వెంటనే వకీల్ గారి మూతికి చేయు అడ్డుపెట్టిరి. (సేకరణ: అహ్మదియ్యా చరిత్ర భాగం1, పుట 543 అనుబంధము) ఇది హుజూర్ గారి ఉన్నతమైన లక్షణము. తమను తాము ఆపధలోకి నెట్టుకొనుచు తన ప్రాణ శత్రువు గౌరవ మర్యాదలను కాపాడిరి.

మౌల్వి ఫజల్ దీన్ గారు ఈ సంఘటనను గుర్తు చేసినప్పుడల్లా మిర్జా గారు చాలా విచిత్ర స్వభావం గల వ్యక్తులు. ఒక వ్యక్తి వారి గౌరవాన్నే కాకుండ ప్రాణాన్ని తీయడానికి ప్రయత్నిస్తుంటే, ఆ ప్రయత్నాన్ని బలహీన పర్చుటకు కొన్ని ప్రశ్నలు అడుగుచుండగా వారు వెంటనే నేను అలాంటి ప్రశ్నలకు అనుమతి నివ్వను అని అడ్డు పడడం జరుగుతుంది. (సేకరణ : సీరతుల్ మహది భాగము1, పుట 228-229, ఉల్లెఖనం సంఖ్య 248) ఇది శత్రుత్వాన్ని తగ్గించి క్షమాగుణం కాకుండ ఉపకారం తలపెట్టు స్వభావంనకు ఉదాహరణ. నేటి కాలంలో మనకు ఈ స్వభావం కేవలం ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యునిలో లభించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇలా ఉపదేశించిరి: "వల్ కాజిమీనల్ ఘైజ వల్ ఆఫీన అనిన్నాసి వల్లాహ్ ముహిబ్బుల్ ముహసినీన్ '' ( ఆలే ఇమ్రాన్:135) అనగా స్వచ్ఛమైనవిశ్వాసులు కోపాన్ని అణిచివేసుకుంటారు, మరియు దౌర్జన్యలను క్షమించివేస్తారు, మరియు చెడుకు సమాధానం చెడుతోనే ఇవ్వరు. ( మజ్మూఆ ఇష్తిఆరాత్ సంపుటి1, పుట460, ప్రకటణ నెం॥129, శీర్షిక ప్రభుత్వం శ్రద్ధ చూపు.....అనుబంధము)

మరల వారు జమాఅత్‌ను ఆదేశిస్తు ఇలా తెల్పిరి: ఈ జమాఅత్ ఏర్పాటు చేయుటకు గల ప్రధాన ఉద్దేశము ఏమనగా వాక్కులు, చెవులు, కళ్ళు మొ॥ అన్ని అవయవాల నుండి దైవభీతి బహిర్గతము కావలెయును. విశ్వాసపు తేజస్సు ఆ అవయవాల లోన, బయట కనిపించ వలెయును. సద్గుణాలలో ఉన్నత స్థాయిని చేరుకొనవలెను, అనవసర కోపతాపాల నుండి పూర్తిగా విముక్తి పొందాలి.మరల ఇలా తెల్పిరి: జమాఅత్ సభ్యులలో నేటికి అనేకులలో కోపా తాపాలు గలవు. చిన్న, చిన్న విషయాల పైనే అసూయ, ద్వేషాన్ని పెంచుకుంటారు. దాంతో పరస్పరం తగువులాడుకొంటారు. అలాంటి వ్యక్తులకు జమాఅత్‌లో ఏలాంటి స్థానం లేదు. ఒకరు తిట్టినచో ఎదురువారు నిశబ్దముగా , సమాధానం ఇవ్వకుండ ఓర్పుతో ఉండడంలో కల్గె ఇబ్బంది ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ప్రతి సమాజపు సంస్కరణ ప్రధమముగా ప్రవర్తనల ద్వారా జరుగుతుంది. అందుకే ప్రధమ దశలోనే సహనంను పాటించుతు క్రమశిక్షణను అలవర్చుకోవలెయును. అన్నింటి కన్న ఉత్తమమైన సంస్కరణ విధానం ఏమనగా ఎవరైన తిట్టుచున్నప్పుడు "ఓ అల్లాహ్ అతనికి సంస్కారం ప్రసాదించుము. మరియు అతని హృదయంలో గల ఈర్ష్యను దూరం చేయుము " అని ఆవేదనతో అతని కొరకు దు:ఆ చేయవలెను. ప్రపంచ చట్టం ఎలా ఉన్నదో అల్లాహ్ చట్టం కూడ అలాగే కలదు. ప్రపంచీకులు తమ చట్టంను వీడుటకు సిద్ధంగా లేనప్పుడు అల్లాహ్ తన చట్టంను ఎలా వదులుకోగలడు. కావున ఎప్పటి వరకు మీలో మార్పు చేకూరదో, అప్పటి వరకు అల్లాహ్ దృష్టిలో మీకు ఏ మాత్రం విలువ లేదని గ్రహించుము. ధయా, కరుణ, సహనం, మరియు క్షమాగుణం లాంటి ఉన్నతమైన సుగుణాలు ఉండవలసిన చోట క్రూరత్వం ఉన్నచో అల్లాహు తాలా ఏ మాత్రం మిమ్ములను ఇష్టపడడు. ఒకవేళ మీరు ఆ సుంధరమైన సుగుణాలను అలవర్చుకొన్నచో అతి తొందరలో మీరు అతనికి చేరువగుదురు."

( మల్ఫూజాత్ సంపుటి7, పుట127-128)

అల్లాహ్ తాలా మనకు ఈ రమజాన్‌లో ఒక వైపు తమ ఆరాధనల ప్రమాణమును పెంచుకొను, వాటిని శాశ్వతముగా అవలంబించు అనుగ్రహము మనకు కలిగించినట్లే మరో వైపు ఇతర ప్రవర్తనలు, హక్కుల ప్రమాణములను కూడ స్థాపించుచు వాటిని శాశ్వతముగా చేసుకొను అనుగ్రహము కలిగించుగాక! నేను చెప్పినట్లు ఈ విధముగానైనను జమాఅత్ సేవ చేయువారు మొదటగా గృహములలో కూడ, బయట కూడ తమ ఆదర్శములను నెలకొల్పవలసిన అవసరమున్నది.

దుఆల గురించి నేను మరల గుర్తు చేయుచున్నాను. రమజాన్ మొదటి ఖుత్బాలో కూడ చెప్పియుంటిని. క్లుప్తముగా మరల ప్రస్తావింతును. జమాఅత్ అభివృద్ధి, శత్రువుల కుట్రల నుండి సురక్షితముగా యుండుటకు చాలా దుఆలు చేయుము. ఈ రోజులలో తమ కొరకు దుఆ చేయుచున్నట్లే ఇస్లాం విజయము కొరకు కూడ చాలా దుఆలు చేయుము. అల్లాహ్ తాలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక (ఆమీన్)

మన దేవుడు ఇంతటి ప్రియమైన దేవుడు అయినప్పుడు ఏ త్యాగము చేసినను మనము అతని వద్దకు వెళ్లవలసిన అవసరం ఉన్నది. అతని దాసులం కావలసిన అవసరం ఉన్నది. ఈ పవిత్ర మాసములో లోపాలను కప్పిపుచ్చు, తప్పులను క్షమించు అల్లాహ్ తాలా వైపు పరుగెత్తవలసిన అవసరం ఉన్నది. అతని ముందు మోకరిల్లుటకు పూర్తి కృషి చేయవలసిన అవసరమున్నది. షైతాన్ ప్రతి కోణములో నిలిచి మనలను బంధించు ప్రయత్నంలో యున్నాడు. కావున అతన్ని ఎదురిస్తూ, అల్లాహ్ తాలా ఆశ్రయాన్ని పొందుతూ, వాని దాడి నుండి సురక్షితంగా ఉంటూ వానిని విఫలం చేయాలి. అప్పుడే మనము రమజాన్‌తో నిజమైన ప్రయోజనాన్ని పొందగలము. నేను తెలిపినట్లు ఇందులోనే మన స్వప్రయేజనాలు మరియు జమాఅత్ ప్రయేజనాలు కలవు. జమాఅత్ అభ్యున్నత, సంస్కరణ, వైపే భక్తి మరియు సత్కార్యాములే జమాఅత్ అభివృద్ధికి మూలము. అల్లాహ్ తాలా సామిప్యాన్ని ఎంతగా మనము పొందగలిగితే అంతగానే అతని అనుగ్రహములను పొందతూ జమాఅత్ అభివృద్ధిలో భాగస్వాములము కాగలము.

నా అభివృద్ధి, విజయాలు దుఆల ద్వారానే కలుగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినారని మనకు తెలుసు. కావున ఈ దుఆల రోజులలో పూర్తి ప్రయోజనాన్ని పోందుతూ అల్లాహ్ తాలా ముందు జమాఅత్ అభివృద్ధికై అత్యధికంగా మోకరిల్లాలి. మనము మన దుఆలను తమ వరకే, లేదా మన బంధువుల వరకే పరిమితం చేయకుండా విశాల దృక్పథంతో చేయవలసిన అవసరం ఉన్నది. అప్పుడే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరిన హక్కును నేరవేర్చగలము. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరు భాగ్యాన్ని ప్రసాదించి, అల్లాహ్ తాలా మన పై చేసిన ఉపకారానికి కృతజ్ఞత తెలిపిన వారమగుతాము. జమాఅత్‌లో చేరగానే బైఅత్ చేయగానే మన బాధ్యత తీరిపోలేదు. అహ్మదీ అగుట మాత్రమే సరిపోదు. జమాత్‌లో చేరుట ద్వారా అల్లాహ్ తాలా మనపై ఒక గొప్ప బాధ్యతను మోపినాడు. అదేమనగా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల వైపు మన దృష్టిని మరల్చి, తద్వారానే మనము జమాత్ ప్రగతిలో సహాయకులం కాగలము. మనము బలహీనులము, నిస్సహాయులము, మన తప్పిదాలను, అసమర్థతలను ఒప్పుకొంటున్నాము. అయినను అల్లాహ్ తాలా మనపై ఒక మహోన్నతమైన బాధ్యత మోపినాడు అది అల్లాహ్ అనుగ్రహం లేనిదే సాధ్యము కాదు. కావున మనము దుఆల పట్ల చాలా శ్రద్ధ చూపాలి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 24 MAY 2018 Issue No. 21

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఇదే అంశాన్ని గూర్చి మరొక చోట చాలా గొప్పగా తెల్పిరి. ఒక వేళ వాస్తవంగానే బలహీనులము, నిస్సహాయులము అయినచో మరియు మనకు అప్పగించబడిన కార్యము కూడా అత్యంత ముఖ్యమైనది, కష్టమైనది అయినచో సమస్య ఏమిటనగా అటువంటి కార్యాన్ని మనము ఎలా పూర్తి చేయగలము. ఒకవైపు ఆ కార్యము కూడా పరిపూర్ణతకై చాలా శక్తిని కోరుకుంటున్నది మరో వైపు మనం బలహీనులం, నిస్సహాయులుగా యున్నాము. కావున మనము ఈ రెండు విషయాలలో ఒక దానిని అంగీకరించవలసి వస్తుంది. లేదా మన రెండు ప్రకటనలలో ఒకటి తప్పని అంగీకరించవలసి వచ్చును. లేదా మనము బలహీనులము అనే ప్రకటన అవాస్తవగును మనము అంతటి వినయులము కాదు లేదా మనకు అప్పగించబడిన కార్యము కష్టమైనదను ప్రకటన అవాస్తవమగును లేదా ఇవి రెండూ సరియైనవే అయినచో అల్లాహ్ తాలా మన కృషియే కాకుండా మరి ఏదైనా విధానాన్ని నెలకొల్పినాడని అంగీకరించవలసి వచ్చును.

ఇవి అల్లాహ్ వాక్కులు. మనకు అప్పగించబడిన కార్యము ఖచ్చితంగా పూర్తి అగునని వాగ్దానం కలదు. మరియు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపిన లక్ష్యము నెరవేరవలెను, ఖచ్చితంగా నెరవేర్చును. ఇస్లాం అహ్మదియ్యత్ ప్రపంచంముపై విజయం సాధించునని అనుటలో నాకు ఎలాంటి సందేహం లేదు. కావున దానిని పొందుటకు అల్లాహ్ తాలా మనకు దుఆలు చేయుటను నేర్పినాడు.

ఆ దుఆ ఏమనగా! ఓ అల్లాహ్ మా కృషియే లక్ష్యమును నేరవేర్చదు. మేము బలహీనులము. నిస్సహాయులము. కార్యము చాలా గొప్పది. కేవలం మా కృషియే దానిని పూర్తి చేయలేదు. అయితే నీ ఆజ్ఞ ప్రకారం మేము ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నాము. ఆ కార్యములు సాధ్యమగుటకే నీ అనుగ్రహం ద్వారా రహస్య మార్గాలను బహిర్గతం చేసి ఏ లక్ష్యముకైతె నీవు వాటిని నియమించినావో అందుకు మాకు సహాయంగా నిలుపుము వాస్తంగా మనకు అల్లాహ్ తాలా భౌతిక విధానాన్ని తెల్పినాడు కాని ప్రపంచాన్ని జయించు విధానం మరొకటి కలదు. కాని ఈ విజయాలను పొందేందుకు మన హృదయంలో ఒక కలత, చింత ఖచ్చితంగా ఉండాలి. ఆ కలత మన హృదయాలలో నుండి వ్యక్తం కావాలి.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధములో రాళ్ళను విసిరిన ఉదాహరణనే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఉదాహరించినారు. దీనినే అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను مَا رَمَيْتَ اِذْ رَمَيْتَ وَلٰكِنَّ اللّٰهَ رَمٰى (అధ్యాయము అల్ అన్ఫాల్ : సూక్తి: 18) నీవు రాళ్ళు విసిరినది నీవు కాదు. వాస్తంగా అల్లాహ్ తాలా రాళ్ళను విసిరినాడు. నీవు విసిరిన రాళ్ళు కొద్ది దూరంలోనే పడ్డాయి. కాని అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేయి ఎత్తి రాళ్ళు విసరగానే మేము సుడిగాలుల్ని పంపినందువల్ల అది కోట్ల కొద్ది, మిలియన్ల కొద్ది అవిశ్వాసులు కళ్ళలో కుమ్మరించింది. ఫలితంగా వారు చూడలేక పోయిరి, దాడి చేయలేక పోయిరి. వాస్తవంగా ఆ పిడికిలి రాళ్ళలోనే అల్లాహ్ ప్రకృతి శక్తి కలదు. కావున మన పరిస్థితి బదర్ యుద్ధములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విసిరిన పిడికెడు రాళ్ళ వంటిదే. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విసిరిన రాళ్ళే అవిశ్వాసులను గ్రుడ్డి వారిగా చేయలేదు. కాని అల్లాహ్ తాలా సుడిగాలి రూపంలో విసిరిన రాళ్ళు వారిని గ్రుడ్డి వారిగా చేశాయి.

కావున మన కంటే గొప్ప శక్తి ఏదో ఈ ఘన కార్యాన్ని చేస్తున్నదని. దీనికి ఉత్తమ ఫలితాన్నిస్తుందని మనం అంగీకరించాలి. ఈ ఉత్తమ ఫలితానికై, ఇస్లాంను ఇతర ధర్మాల పై విజేతగా నిలుపుటకై మరో రకమైన సాధనాలు స్పష్టించబడ్డాయని మనం అంగీకరించాలి. ప్రపంచముపై ఇస్లాంను జయింపచేయు ప్రాకరణము, ఆయుధము ఏమనగా! అల్లాహ్ తాలా అనుగ్రహన్ని ఆకర్షించుకొను సాధనాలు దుఆలు. ఇవి అల్లాహ్ తాలా అనుగ్రహం తోనే అసాధ్యమైన కార్యాలను కూడ సుసాధ్యం చేస్తాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు ! ఈ సాధనమే ప్రపంచమంతయు జయింప చేస్తుంది.

అల్లాహ్ తాలా ఈ దుఆల రోజులను మనకై సమకూర్చినాడు. అతను ఇస్లాం, అహ్మదియ్యత్ విజయానికి త్వరగా అవకాశాలను సమకూర్చుమని నిరంతరం దుఆలు చేయాలన్న విషయాన్ని విస్మరించ కూడదు. మనము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిడికెడు రాళ్ళము కావాలి. అల్లాహ్ తాలా వాటి సహాయానికై కోట్ల కొలది రాళ్లను విసిరి అవిశ్వాసులను ఓడించినాడు. అల్లాహ్ తాలా మన బలహీనతలను దూరం చేసి, మన తప్పిదాలను, అలసత్వాన్ని దాచి పెట్టి కేవలం తన అనుగ్రహంతోనే మన లక్ష్యాన్ని చేరుకొను సామాగ్రిని సృష్టించు గాకా! మన బలహీనత, అలసత్వం వల్ల అల్లాహ్ తాలా ఘనత మరుగున పడరాదు. మన అలసత్వం ఇతరులను ఆనందపెట్టునదై ఉండరాదు. అల్లాహ్ తాలా స్వయంగా తన అనుగ్రహం ఘనత గౌరవ ప్రదర్శనకై మన బలహీన హస్తాలకు శక్తినిచ్చు గాక!

(మాఖూజ్ అజ్ ఖుత్బాతె మహ్మూద్ - సంపుటి 18 పుట 509-11)

కావున దుఆల వైపు మనము అధిక శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. మనము బలహీనులము, శక్తిహీనులము, కాని పని అధికముగా ఉన్నది. ఈ రోజులలో చాలా ఎక్కువ దుఆలు చేయవలెను. తమ కొరకు కూడా, ఒకరు మరొకరి కొరకు కూడ, జమాఅత్ అభివృద్ధి కొరకు కూడ. శత్రువు అసఫలము, ఓటమి కొరకు కూడ. అల్లాహ్ తాలా వైభవము, గొప్పతనము బహిర్గతమగుటకు కూడ, ప్రపంచము నేడు దైవ ఉనికిని నిరాకరించుచు పోవుచున్నది. అల్లాహ్ తాలాను గుర్తించును గాక! అల్లాహ్ తాలా మన పాపములను, బలహీనతలను క్షమించుగాక! (ఆమీన్)

☼ ☼ ☼

## 124 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘుడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz